



అవగాహనతోనే.. ప్రమాదాల నివారణ

- వాహన చోదకులు నిబంధనలు పాటించాలి
- రోడ్డు భద్రతా ఉత్సవాల్లో కలెక్టర్ వెంకటమురళి
- బ్లాక్‌స్పాట్లలో సీసీ కెమేరాల ఏర్పాటు : ఎస్పీ తుషార్‌డూడీ



రహదారి భద్రతా నియమాలు పాటించండంటూ అవగాహన ర్యాలీ చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ

బాపట్ల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై ప్రమాదాల నివారణ అవగాహనతోనే సాధ్యమని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలలో భాగంగా బాపట్లలో బుధవారం అవగాహన ర్యాలీ జరిగింది. రవాణాశాఖా ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ ఉన్నతపాఠశాల నుంచి పాతబస్టాండ్ కూడలి వరకు సాగిన ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ తుషార్‌డూడీ తదితరులు పాల్గొన్నారు. హెల్మెట్‌ధారణ ప్రాణానికి రక్ష, అతివేగం పొంచి ఉన్న ప్రమాదం అంటూ పోలీసులు, డ్రైవర్లు ప్లకార్డులతో ర్యాలీలో పాల్గొన్నారు. పాత బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించారు. డ్రైవర్లతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారంతా రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. గంజాయి, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అతివేగ ప్రయాణం ప్రమాదకరమన్నారు. ద్విచక్రవాహనమైతే హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణమైతే సీటుబెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. రాత్రివేళల్లో వాహనాలు నడిపేవారు తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. ప్రమాదాలు నివారించడానికి భద్రతా నియమాలను పోలీసులు నిత్యం అమలు చేస్తూనే ఉన్నారని ఎస్పీ తెలిపారు. అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ఆ ప్రాంతాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ ప్రమాదాలలో ప్రాణాలను కాపాడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విఠలేశ్వర్, రవాణాశాఖాధికారి పరంధామరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, ఆర్డీవో పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.



పాతబస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ సిబ్బంది, పోలీసులు

సేద్యానికి..డ్రోన్లు

- సమయం ఆదా.. ఖర్చుల్లో మిగులు
- సాంకేతిక వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి
- తొలుత మండలానికి ఓ యూనిట్ మంజూరు
- ఇప్పటికే గ్రూపుల ఎంపిక పూర్తి.. శిక్షణకు సన్నాహాలు

వ్యవసాయానికి.. సాంకేతిక సాయం. పురుగుల మందు పిచికారీ చేస్తూ.. ఎరువులు వేస్తూ.. మానవవనరుల కొరతను తీరుస్తూ.. ఐదు గంటల్లో నలుగురు కూలీలు చేసే పనిని గంటలో ఒక్కరితోనే చేస్తూ.. పంట పొలాల్లో డ్రోన్లు సందడి చేయనున్నాయి. సమయం ఆదా.. కూలీల కొరత.. పెట్టుబడిలో మిగులు డ్రోన్ల సేద్యంతో సాధ్యమని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి అడుగుగా సేద్యంలో డ్రోన్ల సేవలను వినియోగించుకునే దిశగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తొలి విడతలో మండలానికి ఓ గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ రైతులకు సాయంగా డ్రోన్లు వినియోగాన్ని అధికారులు అందుబాటులోకి తేనున్నారు. దశలవారీగా అన్ని గ్రామాల్లోని రైతులకు డ్రోన్ల సేవలు అందేలా కార్యాచరణ రూపొందించారు. డ్రోన్ ఆపరేటింగ్‌కు సంబంధించి పైలెట్‌కు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గుంటూరు, నరసరావుపేట, బాపట్ల కలెక్టరేట్ల వేదికగా చేపట్టడానికి వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తోంది.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని వాటిని వ్యవసాయంలోకి కూడా ప్రవేశపెట్టి రైతులను సిద్ధం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. వ్యవసాయంలో సంప్రదాయ విధానాలను వీడి లాభసాటి మార్గాలను అన్వేషించడంతో పాటు ఆ మెలకువలను రైతులకు శిక్షణ రూపంలో ఇవ్వడానికి కూడా వ్యవసాయ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆధునిక సాంకేతికతకు నెలవుగా నిలుస్తోన్న డ్రోన్లను వ్యవసాయానికి ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు అన్ని విధాల అండగా ఉపయోగపడేలా డ్రోన్లను రూపొందిస్తున్నారు. సేద్యం నానాటికి భారమవ్వడం వెనుక పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరగడం ప్రధాన కారణంగా ఉంది. ముఖ్యంగా మానవవనరుల కొరత ఉండడంతో కూలి ఖర్చులు మోయలేనంతగా రైతులను కుదేలు చేస్తున్నాయి. డ్రోన్లను సమర్థంగా వినియోగించుకోగలిగితే ఎంతో

(మిగతా 8వ పేజీలో)

50 శాతం సబ్సిడీ..

డ్రోన్ యూనిట్ వ్యయం గరిష్ఠంగా రూ.15 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 50 శాతం బ్యాంకు రుణ సదుపాయం అందించనుండగా, 40 శాతం రాయితీ రూపంలో ప్రభుత్వం ఇవ్వనుంది. మిగిలిన పది శాతం గ్రూపులోని రైతులు భరించేలా మార్గదర్శకాలు రూపొందించారు. గ్రూపులోని రైతులు తమ అవసరాలకు డ్రోన్‌ను వినియోగించుకుని ఆ తర్వాత నామమాత్రపు అద్దెకు ఇచ్చే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది. తద్వారా ఆ గ్రూపులోని రైతులకు ఆదాయం కూడా సమకూరనున్నది.

అవస్థలు పోయి.. ఆదాయం

పురుగు మందులు, ఎరువుల పిచికారీ సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో పది మంది వరకు మృతి చెందారు. సేద్యంలోకి డ్రోన్లు రావడం వల్ల రైతులకు నేరుగా పురుగు మందులు కొట్టే అవస్థ తప్పనుంది. డ్రోన్లు దక్కించుకున్న గ్రూపులోని రైతులు తమ అవసరాలకు వాడుకోవడంతో పాటు ఇతర రైతులకు అద్దెకు ఇవ్వాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో తెలిపింది. ఎకరాకు రూ.400 వరకు అద్దె వసూలు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.



8

కుంభమేళాకు ఆర్టీసీ స్పెషల్ బస్సు

- టిక్కెట్ ధర రూ. 8,300



నగరవనంలో.. శిల్ప సోయగం

పట్టభద్రులను ప్రభావితం చేస్తే చర్యలు

ఎమ్మెల్సీ ఎన్నికల ఆర్‌వో నాగలక్ష్మి



నదుల అనుసంధానంపై "కదలిక"

- ఎత్తిపోతల నిర్మాణానికి భూముల పరిశీలన
- ఎర్రబాలెం వద్ద పనులను పరిశీలించిన జేసీ సూరజ్
- భూమి సేకరించేందుకు రెవెన్యూ శాఖ ఏర్పాట్లు

(నరసరావుపేట, క్రోసూరు - ఆంధ్రజ్యోతి)

నదుల అనుసంధానంపై కదలిక వచ్చింది. జలహారతి పథకం తొలివిడతలో సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తరలించనున్నారు. ఆయా పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ సంస్థ మెగా ఇంజనీర్లతో కలసి పల్నాడు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌ఘనోరే అమరావతి మండలం వైకుంఠపురం, క్రోసూరు మండలం పీస పాడు గ్రామాల మధ్య పంపు హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు. భూసేకరణపై రెవెన్యూ అధికారులతో చర్చించి అవసరమైన భూములను పరిశీలించారు. ఇంజనీర్లకు, కాంట్రాక్ట్ సంస్థకు జేసీ పలు సూచనలు చేశారు. తహసీల్దార్ వేముల వెంకట నాగరాజు, సర్వేయర్ శ్రీధర్, వీఆర్‌వో ఇబ్రహీం, డీటీ శ్రీనివాసరావులతో పాటు కాంట్రాక్ట్ సంస్థ ఇంజనీరింగ్ నిపుణులు జేసీ వెంట ఉన్నారు. ఈ ప్రక్రియతో అనుసంధానంపై మరో అడుగు పడింది. ఈ పనులను గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించగా తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. తాజాగా ఈ పథకం నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పూనుకోవడంతో పనుల్లో కదలిక వచ్చింది. ఎత్తిపోతల పథకంతో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని ఆయకట్టుకు మహర్దశ పట్టనున్నది. పనులను 2026 జూన్ కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

కుడి కాల్వకు గోదారి..

జలహారతి తొలివిడత సాగర్ కుడికాల్వకు గోదావరి జలాలను తరలిస్తారు. జలహారతి తొలి ప్రయోజనం నాగార్జున సాగర్ జవహర్ కుడి కాల్వ ఆయకట్టు రైతులు పొందనున్నారు. నదుల అనుసంధానం తొలుత సాగర్ కుడికాల్వ వరకు చేపట్టనున్నారు. గోదావరి జలాలను బొల్లాపల్లి జలాశయంలో నిల్వ చేసి అక్కడి నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించే పనులను మూడు దశలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశలో గోదావరి జలాలు 73 టీఎంసీలు మళ్లించి కుడి కాల్వ ఆయకట్టు 9.61 లక్షల ఎకరాలకు అందించాలన్నది ప్రధాన ఉద్దేశం. ఈ ఎత్తిపోతల పథకానికి 2018లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. రూ.6020 కోట్లతో ప్రారంభించగా రూ.1,016 కోట్ల పనులు పూర్తియ్యాయి. ప్రకాశం బ్యారేజీ ఎగువన మూడు పంపు హౌస్‌లు నిర్మించడంతో పాటు ఆరు వరసల్లో 4.57 కిమీ మేర పైపులు ఏర్పాటు చేసి నీటిని మళ్లిస్తారు. అక్కడి నుంచి 40 కిమీ పైగా కాల్వ తవ్వాల్సి ఉంది. మూడు సబ్ స్టేషన్లు నిర్మించాలి. రెండో ప్యాకేజీలో రెండు పంపుహౌస్‌లు నిర్మించాలి. 5.65 కిమీ మేర ఆరు వరసల పైపులు ఏర్పాటు చేయాలి. మరో 15.95 కిలోమీటర్లు కాల్వ తవ్వాలి. రెండు సబ్‌స్టేషన్లు నిర్మించాలి. ఈ ప్యాకేజీ లోరూ.550 కోట్ల పనులు పూర్తి చేశారు. మరో 2,105.82 కోట్ల పనులు చేయాల్సి ఉంది. రెండు ప్యాకేజీలకు సంబంధించి సుమారు 466 ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉంది. భూసేకరణ త్వరలోనే ప్రారంభం కానున్నది. 466 ఎకరాల భూమి అవసరమవుతుందని రెవెన్యూ అధికారులు అంచనా వేసి సర్వే చేశారు. అమరావతి, క్రోసూరు, రాజుపాలెం మండలాల గుండా నకరికల్లు మండలంలోని కుడి ప్రధాన కాల్వలో నీటిని కలుపుతారు. ఆయా మండలాల పరిధిలో భూసేకరణకు రూ.1,044 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. అమరావతి మండలం వైకుంఠపురం వద్ద కృష్ణానది నుంచి నీటిని, అక్కడి నుంచి 66.59 కిలోమీటర్ల పొడవునా పైపులైన్ నిర్మించి సాగర్ కాల్వ 80వ మైలు వద్దకు గోదావరి నీటిని ఎత్తిపోతల ద్వారా తరలించేందుకు పథకాన్ని రూపొందించారు. 56.50 కిలోమీటర్లు గురుత్వాకర్షణ ద్వారా నీటిని తరలిస్తారు. 10.09 కిలోమీటర్లు ఎత్తిపోతల ద్వారా నీటిని కుడి కాల్వకు తరలిస్తారు.



పథకం ప్లాన్‌ను పరిశీలిస్తున్న జేసీ సూరజ్

8 వరకు గడువు పొడిగింపు

గీత కార్మికులకు మరో అవకాశం

12 మద్యం షాపులకు 32 దరఖాస్తులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 8వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎక్సైజ్ విభాగం తొలుత ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ నెల 5 వరకు మాత్రమే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, 7న లాటరీ జరుగుతుందని తెలిపారు. కానీ హైకోర్టులో వేసిన కేసు నేపథ్యంలో ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవడంతో గడువును పొడిగిస్తూ ప్రభుత్వం బుధవారం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో గీత కార్మికులకు కేటాయించిన 12 షాపులకు ఇప్పటి వరకు 32 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజైన శనివారం నెలలో రెండోది కావడంతో బ్యాంకులు ఆ రోజు పనిచేయవని, డీడీలు తీయడం కష్టమవుతుందని, ఆశావహులంతా శుక్రవారం నాటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ నెల 10న జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ జరిపి షాపులను కేటాయిస్తామన్నారు.

సౌత్ సెంట్రల్ నుంచి సౌత్ కోస్టుకు

జోన్ మారనున్న గుంటూరు రైల్వే డివిజన్

దక్షిణ మధ్య రైల్వేతో వీడిపోనున్న 30 ఏళ్ల బంధం

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ సౌత్ సెంట్రల్ నుంచి సౌత్ కోస్టు జోన్‌లోకి మారనున్నది. ఇంచుమించు మూడు దశాబ్ధాల పాటు దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) జోన్‌తో బంధం త్వరలో వీడిపోనున్నది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో హామీ మేరకు కొత్త రైల్వే జోన్ దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ని కేంద్ర రైల్వేబోర్డు నోటిఫై చేసిన దృష్ట్యా ఇందులోకి మారబోతున్నది. విశాఖపట్టణం హెడ్‌క్వార్టర్స్‌గా సౌత్ కోస్టు రైల్వే జోన్ ఏర్పాటు కానున్నది. ఇప్పటివరకు డివిజన్‌పై దక్షిణ మధ్య రైల్వే జోన్ చిన్న చూపు చూస్తూ వచ్చింది. ఒకదశలో సంక్రాంతి, దసరా వంటి పండుగల రద్దీ సమయంలోనూ గుంటూరు మీదగా స్పెషల్స్ నడిపేది కాదు. ఇప్పుడు ఎలక్ట్రిక్ ట్రాక్షన్ అందుబాటులోకి వచ్చాక పరిస్థితిలో కొంత మెరుగైంది. త్వరలో విశాఖ హెడ్‌క్వార్టర్స్‌గా ఉండే సౌత్ కోస్టు రైల్వే జోన్‌లోకి గుంటూరు డివిజన్ మారిపోతుండటంతో ఇక ప్రాధాన్యాలు పెరుగుతాయని అంతా ఆశిస్తున్నారు. నిధుల కేటాయింపులు కూడా పెరుగుతాయన్న అభిప్రాయాన్ని రైల్వేవర్గాలు వ్యక్తపరుస్తున్నాయి.

గుంటూరు డివిజన్ ఇలా..

ఎంపీల పోరాటాల అనంతరం గుంటూరు రైల్వే డివిజన్‌ని విజయవాడ నుంచి వేరు చేస్తూ 1995-96లో కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేసింది. అయితే డివిజన్ ఆపరేషనల్‌కి దాదాపుగా ఎనిమిదేళ్లు పట్టింది. 2003 ఏప్రిల్ 1న అధికారికంగా గుంటూరు హెడ్‌క్వార్టర్స్‌గా ఏర్పడింది. కృష్ణా కెనాల్ - గుంటూరు, గుంటూరు - నంద్యాల, రేపల్లె - తెనాలి, తెనాలి - గుంటూరు, గుంటూరు - పగిడిపల్లి, నడికుడి - మాచర్ల, విష్ణుపురం - జాన్‌పహాడ్, నంద్యాల - యర్రగుంట్ల, కొత్తగా నడికుడి - శ్రీకాళహస్తి సెక్షన్లతో డివిజన్ ఏర్పడింది. గుంటూరు రైల్వే డివిజన్ రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నది. గుంటూరులో 288.87 కిలోమీటర్లు, ప్రకాశం జిల్లాలో 156.70, కర్నూలులో 42.01, నల్గొండలో 102.64, యాదాద్రిలో 38.3, సూర్యపేటలో 4 కిలోమీటర్ల రైల్వేట్రాక్‌ని కలిగి ఉన్నది. త్వరలో అమరావతి రాజధానికి రైలుమార్గం(ఎర్రుపాలెం - నంబూరు) ఏర్పాటు కాబోతున్నది. అయితే ఈ సెక్షన్‌ని అటు విజయవాడకు కేటాయిస్తారా... ఇటు గుంటూరు డివిజన్‌కి ఇస్తారా అన్న దానిపై రైల్వే శాఖ ఇంకా స్పష్టత ఇవ్వలేదు. చిట్యాల, నల్గొండ, మిర్యాలగూడ, విష్ణుపురం, నడికుడి, పొందుగుల, రెడ్డిపాలెం గూడ్స్‌షెడ్లు, నరసరావుపేట, నంద్యాల, జాన్‌పహాడ్, నల్లపాడు(ఆర్‌ఎంసీ), శావల్యాపురం, వినుకొండ, దొనకొండలో సరుకు రవాణా సదుపాయాలు ఉన్నాయి. సిమెంట్ రవాణా కోసం విష్ణుపురం, జానపహాడ్‌లో మూడు కంపెనీలకు సైడింగ్‌లున్నాయి. గుంటూరులో ఒక కాన్‌కోర్ సైడింగ్ ఉన్నది. దీనికి అదనంగా నాగిరెడ్డిపల్లిలో ప్రైవేటు ఫ్రైట్ టెర్మినల్స్ కూడా ఉన్నాయి. డివిజన్ పరిధిలో 75 స్టేషన్లు ఉన్నాయి. వీటిల్లో ఏ1 కేటిగిరీలో గుంటూరు, బీ కేటిగిరీలో నంద్యాల, నల్గొండ ఉన్నాయి. మరో 13 డీ కేటిగిరీలో, 43 ఈ, 13 ఎఫ్, నాన్ ఆపరేషనల్ నాలుగు స్టేషన్లు ఉన్నాయి. ప్రస్తుతానికి గుంటూరు - కృష్ణాకెనాల్, గుంటూరు - తెనాలి డబ్లింగ్ పూర్తి అయ్యాయి. గుంటూరు - నంద్యాల సెక్షన్ దాదాపుగా పూర్తి కావొచ్చింది. నల్లపాడు - బీబీనగర్ డబ్లింగ్ పనులు ప్రారంభమయ్యాయి. 96 శాతం రైలు మార్గాలు విద్యుద్దీకరణ జరిగాయి. రైళ్ల రాకపోకలు అధికంగా ఉండే డివిజన్లలో గుంటూరు రైల్వే డివిజన్ కూడా ఒకటి. కాగా గుంటూరు నుంచి బయలుదేరడం, వేరే ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ఆగిపోవడం, దూరప్రాంతాల నుంచి గుంటూరు మీదగా రాకపోకలు సాగించే రెగ్యులర్, స్పెషల్, వీక్లీ, బైవీక్లీ, ట్రైవీక్లీ కలుపుకుని దాదాపుగా 200లకు పైగానే ఉన్నాయి.



ఉమ్మడి పరిశోధనలకు ఒప్పందం



ఒప్పంద పత్రాలను చూపిస్తున్న వీవీఐటీ, చెన్నై కళాశాలల ప్రతినిధులు

పెదకాకాని, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ, పరిశోధన సంస్థ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై), వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అధ్యాపకులు, విద్యార్థులలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, సాంకేతిక విద్యా, పరిశోధనా, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించేలా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ బుధవారం తెలిపారు. ఎన్.ఐ.టి.టి.టి.ఆర్ చెన్నైలో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఉషా నటేషన్, వీవీఐటీ డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్ మధ్య ఈ ఒప్పంద మార్పిడి జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఉమ్మడి పరిశోధనా ప్రాజెక్టులు, సాంకేతిక విద్యా నాణ్యత పెంపు, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ వంటి అంశాలలో సహకారం అందుతుందని వివరించారు. పాఠ్యాంశ అభివృద్ధి, ప్రశ్నపత్రం సెట్టింగ్, నిరంతర మూల్యాంకన పద్ధతులు, విద్యా ఆడిట్, అక్రిడిటేషన్ రంగాలలో శిక్షణ ఉంటుందన్నారు. రెండు సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా ఉన్న సాంకేతిక అధ్యాపకులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలపై శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 23 మందికి ఉద్యోగాలు

గుంటూరు (విద్య) ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో రినెక్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని వివరించారు. ఎంపికైన వారికి ఇంటర్న్‌షిప్ సమయంలో రూ.25 వేలు స్టైపెండ్, ప్రతిభ ఆధారంగా రూ.10 లక్షల వార్షిక వేతనం అందిస్తారని తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్, కె.మద్దినేని తదితరులు అభినందించారు.

మద్యం దుకాణాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గౌడ, గౌడ్ సంఘీయుల మద్యం దుకాణాలకు దరఖాస్తు గడువు ఈ నెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు గుంటూరు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు బుధవారం తెలిపారు. గత నెల 27న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 5వ తేదీతో మద్యం షాపుల దరఖాస్తు గడువు ముగిసిందన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుల ప్రక్రియను ఈ నెల 8వ తేదీ వరకు పొడిగించిందని తెలిపారు. గుంటూరు జిల్లాలో 13, పల్నాడు జిల్లాలో 13 చొప్పున రెండు జిల్లాలలో 26 మద్యం షాపులకు టెండర్లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 10న దుకాణాలకు లాటరీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

చేయి తడపాల్సిందే!

- కమీషన్ల కోసం పెండింగ్‌లో ఫైళ్లు
- మీటింగ్ బిల్లుల పేరుతో అధికారుల ఈటింగ్
- ఇదీ జడ్పీలోని అధికారుల అవినీతి తీరు

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): గతేడాది అక్టోబర్ 3న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఏర్పాట్లకు సంబంధించిన బిల్లులు లక్షల్లో ఉన్నాయి. ఇంతవరకు ఒక్క రూపాయి చెల్లింపు జరగలేదు. కారణం జిల్లా పరిషత్‌లో నిధుల్లేక కాదు. కమీషన్ల వ్యవహారం కొలిక్కి కాక. ఆ బిల్లులు చెల్లించాలంటే గట్టిగా నలుగురు, ఐదుగురికి చేతులు తడపాలి. ఆ పని కాలేదు కనుక మూడు నెలలు దాటినా బిల్లుల చెల్లింపు వ్యవహారం జడ్పీ చుట్టూ గింగిరాలు తిరుగుతుంది. ఈ ఒక్క బిల్లులే కాదు. జడ్పీలో ఏ బిల్లుకు మోక్షం కలగాలన్నా చివరిగా మనీ మంత్రం పడాల్సిందే.

మీటింగ్ బిల్లుల పేరిట అవినీతి

గుంటూరు జిల్లా పరిషత్‌లో సర్వసభ్య సమావేశాలు పేరిట భారీ అవినీతి జరుగుతుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశం పేరుతో రూ.3 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు జడ్పీ నిధులను డ్రా చేస్తున్నారు. గతంలో మరింత ఎక్కువ మొత్తంలో డ్రా చేసేవారు. సర్వసభ్య సమావేశం పేరుతో డ్రా చేసే నిధుల్లో ఎక్కువ భాగం ముఖ్యుల జేబుల్లోకి వెళ్లాయన్న ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నాలుగు స్థాయిల్లో ఈ నిధులకు సంబంధించిన పంపకాలు జరిగేవి. ఆ బిల్లుల వ్యవహారం చూసే కీలకమైన ఉద్యోగి చేతుల మీదుగా అందరికీ కవర్లు అందేవన్న ప్రచారం ఉంది. ఇన్ని స్థాయిల్లో పంపకాలు జరగాలి కనుక సర్వసభ్య సమావేశం బిల్లు కూడా భారీగా పెరిగిపోయేది. ఇప్పుడు కూడా తూచా తప్పకుండా అదే జరుగుతోంది.

అన్నిస్థాయిల్లో అదే పరిస్థితి..

జిల్లా పరిషత్‌లోని కొందరిపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. ఎక్కడికి వెళ్లినా ఎంతో కొంత ఇవ్వనిదే పని కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కనీసం రూ.25 వేలు ఇవ్వాల్సి వస్తుందని ఒక అధికారి వెల్లడించారు. ఇవ్వకపోతే ఇబ్బందులు వస్తాయన్న ఆలోచనతో ముట్టజెప్పాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లా పరిషత్‌లో కొన్ని వందల ఫైళ్లు నిలిచిపోయాయి. అవి ఏ స్థాయిలో ఉన్నాయో కూడా చెప్పటం కష్టమేనని కొందరు అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ ముడుపుల శాతం తేలక ఆగిపోయినవేనని చెబుతున్నారు. ఆ విషయం తేలకపోతే ఫైల్ ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. సాధారణంగా బిల్లు చెల్లింపు కోసం కాంట్రాక్టర్లు ఎక్కడో ఒకచోట కొంతవరకు ముట్టచెబుతారు. ఇక్కడ మాత్రం అన్ని చోట్లా ఇవ్వాల్సి వస్తుందని ఒక కాంట్రాక్టర్ చెప్పారు.

48 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు

- కలెక్టర్ పి.అరుణ్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి నీలావతి దేవి

నరసరావుపేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 48 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 32,434 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. వీరిలో 17,905 మంది మొదటి సంవత్సరం, 14,529 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉన్నారని వివరించారు. మరో 2117 మంది విద్యార్థులు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 9 కేంద్రాల్లో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక హెల్త్‌అసిస్టెంట్‌ను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఏ పరీక్షా కేంద్రానికి అయినా చేరుకునే విధంగా కీలక ప్రాంతాల్లో మెడికల్ వ్యాన్లను సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆర్వో మురళి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి నీలావతి దేవి, డీఈవో చంద్రకళ, డీఎంహెచ్ఓ రవి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

ఇంటర్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు బుధవారం ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. 11 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం జరిగిన ప్రాక్టికల్ పరీక్షలకు 617 మంది హాజరు కాగా 89 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో నీలావతి దేవి తెలిపారు. సాయంత్రం 10 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 502 మంది హాజరు కాగా 39 మంది గైర్హాజరయ్యారని చెప్పారు.

ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుంటూరు, కృష్ణా ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. బుధవారం అమరావతిలోని ఏవీఆర్ కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ స్థాయి ఉమ్మడి కూటమి నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి గొట్టిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్నికల నిర్వహణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు అధ్వానంగా మారాయని, కూటమి అధికారంలోకి వచ్చిన 8 నెలల పాలనలో రాష్ట్ర అభివృద్ధితోపాటు సంక్షేమం పరుగులు పెట్టేలా ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారన్నారు. త్వరలో నిరుద్యోగ భృతి, తల్లికి వందనం పథకాలు అమల్లోకి రానున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో పట్టభద్రుల ఓట్లు సుమారు 7.5వేలు ఉన్నాయని, అత్యధిక శాతం కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటికి పోలైయ్యేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి 30 మంది ఓటర్లకు ఒకరిని పర్యవేక్షకునిగా ఉంచామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాము, కేకే చౌదరి, గుంటూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్వీవీ వరప్రసాద్, ఎంపీపీ ఎం.హనుమంతరావు, ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సీఎంను విమర్శించే అర్హత జగన్‌కు లేదు

- ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): సీఎం నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే అర్హత జగన్‌కు లేదని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. జగన్ మాట్లాడిన తీరుపై స్థానిక టీడీపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జీవీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చారనీ, కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదనీ, రానున్న రోజుల్లో ఆ ఎమ్మెల్యే పదవి కూడా కోల్పోయి, సీబీఐ కేసుల్లో శిక్ష పడటం ఖాయమని అన్నారు. జగన్ అవినీతి కేసుల్లో 16 నెలలు జైలులో ఉన్నా, రాజశేఖరరెడ్డిపై అభిమానంతో గెలిపించారని, రాష్ట్రానికి సీఎంగా ఉండి నట్టేట ముంచారని విమర్శించారు. ఇసుక, మద్యం గురించి మాట్లాడే అర్హత లేదనీ, ప్రభుత్వ మద్యం షాపులు పెట్టి గ్రామాల్లో బెల్టుషాపుల తెరిపించి లక్షల కోట్లు దోచుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, గాడితప్పిన వ్యవస్థను సీఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని, జగన్ ఆత్మ విమర్శ చేసుకుంటే మంచిదని సూచించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పీవీ సురేష్, షమీమ్, గుంటూరు సాంబశివరావు పాల్గొన్నారు.

సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా రీసర్వే

పెదకాకాని, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): చట్టపరిధికి లోబడి సహజ న్యాయ సూత్రాలను అనుసరిస్తూ రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ జి.జయలక్ష్మి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పిదాలను అధిగమిస్తూ సజావుగా రీసర్వే పూర్తి చేయాలని సూచించారు. బుధవారం గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లకు శిక్షణ, సమీక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ రీసర్వే డీటీలకు విస్తృత అధికారాలు కల్పించామనీ, వాటిని సమస్యల పరిష్కారానికి వినియోగించాలన్నారు. రెవెన్యూ రికార్డులలో నెలకొన్న లోపాలను అధిగమించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్పష్టమైన రికార్డుల రూపకల్పనకు మార్గం సుగమం చేయాలన్నారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల సంచాలకులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల అదనపు సంచాలకులు గోవిందరావు మాట్లాడుతూ సమస్యలను లోతుగా అవగాహన చేసుకుని పరిష్కారం చూపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌లు దాదాపు 550 మంది సదస్సుకు హాజరయ్యారు. గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, కేంద్ర కార్యాలయం ఉప సంచాలకులు డీఎల్ బీఎల్ కుమార్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కేజియా కుమారి, సహాయ సంచాలకులు ఎంవీ రంగప్రసాద్, ప్రశాంతి, ఏవీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల మూల్యాంకనంలో నిబంధనలకు నీళ్లు

నరసరావుపేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ డిగ్రీ పరీక్షల మూల్యాంకనంలో నిబంధనలు పాటించడం లేదు. మూల్యాంకనంకు నిర్ణీత సమయం కేటాయించడం లేదని తెలిసింది. దీంతో అధ్యాపకులు ఇబ్బందులకు గురవుతున్నట్లు సమాచారం. యూజీసీ ప్రవేశపెట్టిన ఆనర్స్ విధానం కారణంగా పాఠ్యాంశాలు బోధించని అధ్యాపకులు వారికి సంబంధంలేని జవాబు పత్రాలను దిద్దుతున్నట్లు ప్రచారం. మూల్యాంకనంకు రాని అధ్యాపకుని ఐడీ నంబరును ఉపయోగించి బోధనేతర సిబ్బంది చేత జవాబు పత్రాలు దిద్దుస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నరసరావుపేటలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రంపై పలు ఆరోపణలున్నాయి. డిగ్రీ ఆనర్స్ విధానం వలన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఒక్కొక్క సబ్జెక్టును ఇద్దరు. ముగ్గురు వేర్వేరు సబ్జెక్ట్ అధ్యాపకులు బోధించాలి. దీంతో ఆయా సబ్జెక్టుల పేపర్ జవాబు పత్రాలను ఏఏ అధ్యాపకులు మూల్యాంకనం చేయాలనే దానిపై వర్సిటీ పరీక్షల విభాగం స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో మూల్యాంకన కేంద్రం నిర్వాహకులు ఆయా పత్రాల మూల్యాంకనం చేసేందుకు కొందరికే ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆ పాఠ్యాంశం బోధించిన అధ్యాపకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మల్టీ డిసిప్లీనరీ పేపర్, స్కిల్ పేపర్లను సబ్జెక్ అధ్యాపకులతో సంబంధం లేకుండా మూల్యాంకన చేయిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మూల్యాంకన కేంద్రంలో లోపాల ప్రభావం విద్యార్థుల మార్కులపై పడుతుందన్న అభిప్రాయం అధ్యాపకుల నుంచి వ్యక్తమవుతోంది. మూల్యాంకనం 5 నుంచి 6 గంటల పాటు జరగాలి. ఒక్కొక్క అధ్యాపకుడు రోజుకు 30 జవాబు పత్రాలను దిద్దాలి. ఇక్కడి కేంద్రంలో మూల్యాంకనకు కేవలం మూడు గంటలు ఇస్తున్నట్లు సమాచారం. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సమయం ఇస్తునట్టు పలువురు అధ్యాపకులు చెబుతున్నారు. మూల్యాంకనకు హాజరు కాని అధ్యాపకుల పేరు మీదుగా బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. యూనివర్సిటీ పరీక్షల విభాగం కో ఆర్డినేటర్ కృష్ణారావును వివరణ అడగ్గా కేంద్రాన్ని తనిఖీ చేస్తామని, తమ విచారణలో అవకతవకలు ఉన్నట్టు వెల్లడైతే తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వర్సిటీలో స్కిల్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు



వర్సిటీలో పలు విభాగాలను పరిశీలిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్

పెదకాకాని, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మరో నైపుణ్య శిక్షణ కేంద్రానికి వేదిక కానుంది. విద్యార్థులు, యువతకు మెరుగైన నైపుణ్యాలు నేర్పించి వారిని ఉపాధి మార్గాల వైపు పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ విశ్వవిద్యాలయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. లేబర్, బాయిలర్స్ అండ్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్, ప్రత్యేక కార్యదర్శి ఎ.వాణి ప్రసాద్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ఎస్‌డీసీ) ఎండీ, సీఈవో గణేష్ కుమార్‌ల బృందం బుధవారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ గంగాధరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలంతో కలిసి దూరవిద్య కేంద్రాన్ని పరిశీలించారు. స్కిల్ ఓరియంటేషన్, స్కిల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి, అందుకు అవసరమైన వసతులు గుర్తించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏపీఎస్ఎస్‌డీసీలు సంయుక్తంగా చేపట్టాల్సిన పలు స్కిల్ ఇనిషియేటివ్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వీసీ గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీలో స్కిల్ ఎకో సిస్టం ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్, దూర విద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

8న నవోదయ ప్రవేశానికి ఎంపిక పరీక్ష

చిలకలూరిపేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయం 9, 11 తరగతులలో (లేటరల్ ఎంట్రీ) ప్రవేశానికి ఎంపిక పరీక్ష ఈ నెల 8న నిర్వహిస్తున్నట్టు మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్. నరసింహారావు బుధవారం తెలిపారు. మొత్తం 7 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. 9వ తరగతి పరీక్షకు 1,372 మంది, 11వ తరగతి పరీక్షకు 695 మంది దరఖాస్తు చేసినట్టు వివరించారు. 9వ తరగతి పరీక్ష చిలకలూరిపేటలోని చౌదరయ్య స్కూలు, శారద హైస్కూల్, ఆర్వీఎస్‌సీవీఎస్ హైస్కూల్, నరసరావుపేటలోని మున్సిపల్ బాలుర హైస్కూల్, శంకరభారతిపురం జడ్పీ హైస్కూల్‌లలో జరుగుతాయని తెలిపారు. 11వ తరగతి పరీక్ష మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయం, చిలకలూరిపేట ఏఎంజీ హైస్కూలులో జరుగుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను ఆన్‌లైన్‌లో నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. వివరాలకు 90143 07677 నంబరుకు సంప్రదించాలని కోరారు.

గ్రానైట్ లారీ స్వాధీనం



అధికారులు స్వాధీనం చేసుకున్న గ్రానైట్ లారీ

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎటువంటి అనుమతి లేకుండా గ్రానైట్ రాయిని తరలిస్తున్న లారీని గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ ఎస్పీ డి.సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళగిరి కాజా టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గ్రానైట్ తరలిస్తున్న లారీ తారసపడింది. గ్రానైట్ తరలింపునకు అవసరమైన పత్రాలను చూపించకపోవడంతో అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించారు. లారీని మంగళగిరి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు సీఐ కె.చంద్రశేఖర్ తెలిపారు.

గుర్తుతెలియని మహిళ మృతి

మాచర్లటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మాచర్ల పట్టణంలో బుధవారం జరిగింది. గత నెల 27న సుమారు 50 ఏళ్ల వయసున్న ఓ మహిళ పట్టణంలోని చంద్రవంక బ్రిడ్జి వద్ద అపస్మారక స్థితిలో ఉండడాన్ని గుర్తించి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. అనంతరం ఆమెను వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 1న మృతి చెందింది. మృతురాలు తెలుపురంగుపై నలుగురంగు డిజైన్ల చీర, ఆకుపచ్చ జాకెట్ ధరించి ఉంది. మృతురాలు వివరాలు తెలిసిన వారు పట్టణ పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని పట్టణ ఎస్ఐ సంధ్యారాణి తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం బుధవారం నాటికి 548.50 అడుగులు ఉంది. ఇది 206.48 టీఎంసీలకు సమానం. ఔట్‌ఫ్లో వాటర్‌గా 47,705 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	123,132,142
చికెన్ విత్ స్కిన్	230.00
చికెన్ స్కిన్ లెస్	240.00

1,27,321 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,21,569 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,27,321 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 72,162 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	9000	13700	334	9500	11500
నెంబరు. 5	10000	13000	నెంబరు.5	--	--
273	10500	12000	273	--	--
341	10000	15000	341	--	--
4884	9500	12000	4884	--	--
సూపర్ 10	10500	14000	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	15500	తేజ	11000	14700
బ్యాడిగి	10000	12500	బ్యాడిగి	9000	10000
దేవనూరు డీలక్స్	10000	13500	దేవనూరు డీలక్స్	--	--
తెల్లకాయలు	4000	7500	తెల్లకాయలు	4000	7500

నేడు వేమూరులో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం

వేమూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ క్యాంపెయిన్ సమావేశాన్ని గురువారం మధ్యాహ్నం 3 గంటల వేమూరులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశానికి ఎమ్మెల్యే ఆనందబాబు హాజరవుతారని మండల పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రాడ్యుయేట్లు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రాడ్యుయేట్స్ ఓట్లను పరిశీలించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.

నేడు ఆక్వా రైతులకు అవగాహన సదస్సు

కర్లపాలెం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఆక్వా రైతులందరికి కర్లపాలెంలోని శ్రీవాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఎన్ఎఫ్‌డీబీ, మత్స్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం సమావేశం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి బి.కృష్ణకిషోర్ తెలిపారు. ఆక్వా ఇన్సూరెన్స్ గురించి సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లాలోని ఆక్వా రైతులందరూ తప్పనిసరిగా అవగాహన సదస్సుకు హాజరుకావాలని కోరారు. వీరి వెంట మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కిషోర్ ఉన్నారు.

మద్యం షాపు టెండర్ల గడువు పొడిగింపు

నగరం, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి) : నగరంలో నూతన మద్యం పాలసీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులకు సంబంధించి కల్లు గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్ కేటాయించి మద్యం షాపుల టెండర్లు పొడిగించినట్లు నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ మాటూరి శివరామ్ ప్రసాద్ తెలిపారు. ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో సబ్ క్యాస్టు గౌడ కులస్తులకు ఒక్కషాపు కేటాయించటం జరిగిందన్నారు. ఈ షాపునకు టెండర్ వేసేందుకు ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు, దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సేకరిస్తారని, దీనిలో టెండర్లు వేసేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా కోరారు.

నగరం కళాశాల విద్యార్థినికి జాతీయ స్థాయిలో బంగారు పతకం

నగరం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : నగరం ఎస్వీఆర్ఎం కళాశాల విద్యార్థిని జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించటం రాష్ట్రానికే గర్వకారణమని నగరం ఎస్వీఆర్ఎం కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ వల్లభనేని బుచ్చియ్యచౌదరి అన్నారు. ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడల్లో కయాకింగ్ కామోయింగ్ పోటీలలో కళాశాల సెకండ్ బీసీఏ విద్యార్థిని నగిడి గాయత్రి అద్వితీయ ప్రతిభ కనబరిచి గోల్డుమెడల్ సాధించినట్లు తెలిపారు. అనంతరం ఆ విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీవీ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ అమిరేష్‌రెడ్డి, పీఈటీ సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

దివ్యాంగుల పింఛన్ పొందుతున్న వారు వైద్యపరీక్షలకు హాజరుకావాలి

చెరుకుపల్లి, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక భద్రతా పింఛన్‌ల పథకంలో దివ్యాంగుల పింఛన్‌లు కొందరు అనర్హులు పొందుతున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో పింఛన్‌ల పునఃపరిశీలన కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో దృష్టి లోపంతో పింఛన్‌లు తీసుకుంటున్న వారు 117 మంది, బాపట్ల ఏరియా వైద్యశాలలో వినికిడి లోపంతో పింఛన్‌లు తీసుకుంటున్నవారు 297 మంది తెనాలి ఏరియా వైద్యశాల లో ఈనెల 12 నుంచి మార్చి 19 వరకు వైద్య పరీక్షలకు హాజరుకానున్నారు. గ్రామాల వారీగా సచివాలయ ఉద్యోగులు వారికి తేదీ, సమయం సూచిస్తూ నోటీసులు అందిస్తారని తెలిపారు. ఆ సమయానికి సదరు పింఛన్‌దారులు వైద్య పరీక్షలకు హాజరుకావాలని కోరారు. వైద్య పరీక్షలకు హాజరుకాకుంటే తాత్కాలికంగా పింఛన్ నిలిపివేయటం జరుగుతుందన్నారు.

మైనారిటీలకు చంద్రబాబు సముచిత స్థానం

అమృతలూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : మైనారిటీలకు చంద్రబాబునాయుడు హయాంలో సముచిత స్థానం ఉంటుందని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్ అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులుగా ఆయన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలసి విచ్చేశారు. ఈ సందర్భంగా షేక్ ముస్తాక్ అహ్మద్‌ను స్థానిక టీడీపీ ముస్లింలు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ముస్లింకు జగన్ చేసింది ఏమి లేదన్నారు. చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ముస్లింలు అందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. సన్మానించిన వారిలో క్రొత్తపల్లి రవీంద్రబాబు, గొట్టిపాటి గంగాధర్, షేక్ షరీఫ్, మౌలాలీ, మస్తాన్, ఆషిక్, బాజీ, సుభానీ, రంజానీ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

బాపట్ల రూరల్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : వివాహిత అదృశ్యంపై బాపట్ల రూరల్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన షేక్ రహాన ఈ నెల 3వ తేదీ నుంచి కనిపించటం లేదని తల్లి షేక్ బషీరూబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.



అమృతలూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



రేపల్లెలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకుడు జంగా కృష్ణమూర్తి

చంద్రన్న స్వప్నాన్ని సాకారం చేద్దాం

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

చుండూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ పాలనా కాలంలో అన్ని వ్యవస్థలు తిరోగమనబాట పట్టాయి.. తిరిగి రాష్ట్రాన్ని దేశంలో ఉన్నత పథంలో నిలపడమే చంద్రన్న స్వప్నం... అది సాకారం కావడానికి గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త చంద్రన్న ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. చుండూరులో బుధవారం మండల పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. చుండూరు మండల వాసి అయిన ఆలపాటి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. మండలంలో 1600 ఓటర్లు ఉన్నారు. వారు ఎక్కడ ఉన్నా ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలకు వచ్చే విధంగా ఆయా గ్రామాల నాయకులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ, జగన్ తన పాలనా కాలంలో కోలుకోలేనంతగా రాష్ట్రాన్ని తన వర్గంతో ఆర్థికంగా దోపిడీ చేశాడన్నారు. ఇప్పుడు చంద్రబాబు ఆలోచన అంతా రాష్ట్రాన్ని పునఃనిర్మించడమేనని, విద్యావంతులైన ఓటర్లు వాస్తవాలను గ్రహించి రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలపాటికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గుదేటి ఎల్లారెడ్డి, పార్టీ నాయకులు వీఎస్‌కే ప్రసాద్, బాలకోటిరెడ్డి, కుర్రి వెంకటరెడ్డి, జొన్నకూటి సాంబశివరావు, దేవిరెడ్డి నాగేశ్వరరావు, మన్నవ రాజశేఖర్, ఆళ్ల వెంకటసుబ్బారెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి, శ్రీమాన్, కొల్లి శ్రీనివాసరెడ్డి, రాయపాటి శ్రీనివాసరావు, కావూరి శ్రీనివాసరావు, తన్నీరు శ్రీనివాసరావు, దుంపల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి మనిషి ఆలపాటి : ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజలందరి మనిషి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం ఆయన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఉమ్మడి, గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా అలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన గెలుపు ఖాయమని, అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ప్రతి 30 మంది ఓటర్లకు ఒక కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రాష్ట్ర పరిశీలకుడు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ జగన్ సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ట్రోల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని, ఆయన నామినేషన్ దాఖలు కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో క్రొత్తపల్లి రవీంద్రబాబు, గొట్టిపాటి భానుగంగాధర్, గుత్తికొండ శాంతకుమారి, పాములపాటి వెంకటసుబ్బారావు, బొంతా ఆంజనేయులు, శరణు గిరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటి రాజాను గెలిపించాలి

- నియోజకవర్గ పరిశీలకుడు జంగా కృష్ణమూర్తి

రేపల్లె, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు సేవలు అందించటంలో ముందంజలో ఉండే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ కూటమి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను సమష్టి కృషితో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల రేపల్లె నియోజకవర్గ పరిశీలకుడు జంగా కృష్ణమూర్తి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమి ముఖ్యనేతలు, బూత్ కన్వీనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో విధ్వంసానికి ప్రజలు భయాందోళన చెందారని, ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి సహకారంతో ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజార్టీతో ఎన్నుకున్నారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలు అందించిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి అంతా అండగా నిలిచి ఆయన గెలుపునకు కృషి చేయాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి అనగాని తరఫున మనమంతా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా నిలవాలని సూచించారు. కొల్లూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రావు మాట్లాడుతూ తెనాలి, వేమూరు ఎమ్మెల్యేగా, మంత్రిగా తీరప్రాంత అభివృద్ధికి కృషి చేసిన ఆలపాటికి అండగా నిలిచి ఘనవిజయాన్ని సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యారావు, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు, టీడీపీ నాయకులు ఓగిబోయిన వెంకట్‌యాదవ్, మల్లాది రామకృష్ణ, చింతల సుబ్బారావు, రేపల్లె రామాంజనేయులు, మేకా వెంకట శివ రామకృష్ణ, నర్రా సుబ్బయ్య, కోఆర్డినేటర్ శాంతిబాబు, పొన్నూరు గౌరీ రామకుమారి, నాగశ్రీ, జీవీ నాగేశ్వరరావు, పిన్నిబోయిన లక్ష్మీనరసింహ, గోగినేని వసుధ, వీవీ చింతా రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ జె.వెంకటమురళి



ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమావేశమై సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి నోడల్ ఆఫీసర్‌లను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ ప్రాంగణంలోని సమావేశం హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వాహణపై తీసుకోవాల్సిన చర్యలు గురించి బుధవారం నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్లలో ఎమ్మెల్సీ ఎన్నికలు 12 మండలాలలో ఫిబ్రవరి 27వ తేదీన జరుగుతాయన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పరిధిలోని 12 మండలాలలో మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన నోడల్ ఆఫీసర్లు వారికి అప్పజెప్పిన బాధ్యతలను పారదర్శకంగా అమలు చేయాలని తెలిపారు. బాపట్ల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 12 మండలాలలో 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు 24,440 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. వీరిలో పురుషులు 15,290 మంది, మహిళలు 9,150 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.గంగాధర్‌గౌడ్, జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, ముఖ్యప్రణాళికాధికారి శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి రాజదేబోరా, జిల్లా వ్యవసాయశాఖాధికారి రామకృష్ణ, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికి ఆల్‌బెండజోల్ తప్పనిసరిగా ఇవ్వాలి

జిల్లాలో 0 నుంచి 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికి ఆల్‌బెండజోల్ టాబ్లెట్‌లను తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారులతో బుధవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 10వ తేదీన అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో పిల్లలకు నులి పురుగుల మందులను పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 10వ తేదీన విద్యార్థులు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, ముఖ్య ప్రణాళికాధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూములకు ఎన్‌వోసీలు జారీ చేయాలి

- మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాంబశివరావు

బాపట్ల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మాజీ సైనికులకు కేటాయించిన భూములు 10 సంవత్సరాలు దాటితే వెంటనే ఎన్‌వోసీలు జారీ చేసి ఆదుకోవాలని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. ఆయన బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సైనికులకు కేటాయించిన భూములకు సమయానుకూలంగా ఎన్‌వోసీ పట్టాలు ఇవ్వనందున భూకబ్జాదారులు అక్రమించుకొని మాజీ సైనికులను బెదిరించే కేసులు కూడా తమ దృష్టికి వస్తున్నట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా మాజీ సైనికులకు న్యాయం చేసేవిధంగా మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు వెంటనే స్పందించి ఎన్‌వోసీ పట్టాలు ఇప్పించేందుకు కృషి చేయాలని రాష్ట్ర మాజీ సైనికుల తరుపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

బాపట్ల ఏవీవీ ఉన్నత పాఠశాలకు స్టీల్ బల్లలు, మెష్‌లు వితరణ

బాపట్ల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఏవీవీ ఉన్నత పాఠశాలకు స్టీల్ బల్లలు, స్టీల్ మెష్‌లను పాఠశాల పూర్వ విద్యార్థి జి.ప్రకాష్, రిటైర్డ్ కాబోయే ఉపాధ్యాయులు కె.కళ్యాణి, ఐ.శ్రీనివాసులు బహూకరించారు. బుధవారం దాతలు చేత వాటిని ప్రారంభించారు. అనంతరం దాతలను పాఠశాల యాజమాన్య కమిటీ దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.సరస్వతి, పాఠశాల ప్రెసిడెంట్ కె.గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ బిహరినాధమురళి, కరస్పాండెంట్ రఘురామ్, జాయింట్ సెక్రటరి ఎస్.మురళీధర్, కమిటీ సభ్యులు టి.సుబ్బారావు, దీక్షితులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

బాపట్ల రూరల్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం కొండుభొట్లవారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద బుధవారం ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ పాల్గొని గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరి ఝాన్సీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి, హెల్త్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ, ఆయా ప్రసన్న, ఏఎన్ఎం నవకుమారి, ఆశా వర్కర్లు మహాలక్ష్మి, ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



సాయిబాబు మృతదేహం

పిట్టలవానిపాలెం ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : నీళ్ళ మోటారుకు ఉన్న విద్యుత్ వైరు తెగిపోవటంతో దానికి మరమ్మతులు చేసే క్రమంలో విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇది. మండలంలోని జిఎన్‌పాలెం గ్రామానికి చెందిన దబ్బకూటి సాయిబాబు (60) బుధవారం సాయంత్రం నీళ్ళు పెట్టేందుకు మోటారు వేయగా విద్యుత్ వైరు తెగి ఉండటంతో దానిని జాయింట్ చేసే క్రమంలో విద్యుదాఘాతంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చందోలు పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రబీ సీజన్ పంటలను ఈకేవైసీ చేయించుకోవాలి

రేపల్లె, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి) : రబీ సీజన్‌లో రైతులు వేసిన పంటలను తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ ఆర్.విజయబాబు అన్నారు. మండలంలోని గుడ్డికాయలంక గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేపల్లె సబ్‌డివిజన్ పరిధిలో రైతులు వేసుకున్న మొక్కజొన్న, మినుము, పెసర, జనుము పంటలకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అపరాలలో పల్లాకు తెగులు అక్కడక్కడ కనబడుతుందని తెలిపారు. దీని నివారణకు వేపనూనె 5 మి.లీటర్ల నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. తెగులు సోకిన మొక్కలను పీకివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.

పైర్ల సంరక్షణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి

వేమూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : పైర్ల సంరక్షణకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి సునీత సూచించారు. మండలంలోని వరహాపురం, కుచ్చెళ్లపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి మొక్కజొన్న, జొన్నపైర్లను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి జొన్న, మొక్కజొన్న పైర్లకు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకం గురించి వివరించారు. కలుపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు.

ఆధ్యాత్మికవేత్త వెంకటేశ్వరరావుకు సత్కారం



వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న సత్యనారాయణ, కోటేశ్వరరావు తదితరులు

చెరుకుపల్లి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : మూడు దశాబ్దాలుగా మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో భక్తి భావాన్ని పొందించిన ఆధ్యాత్మికవేత్త పడమటి వెంకటేశ్వరరావును సమరసత సేవా ఫౌండేషన్ వారు సత్కరించారు. మండలంలోని రాజోలు శివాలయం వద్ద ఫౌండేషన్ ధర్మనిధి సేకరణ కార్యక్రమం సందర్భంగా బుధవారం నేతలు, స్థానికులు ఆయనను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఫౌండేషన్ ఏర్పడిన నాటి నుంచి అందులో పని చేస్తూ జిల్లాస్థాయి నేతగా వెంకటేశ్వరరావు ఎదిగారని జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. తొలి విరాళంగా రూ.1,116 వెంకటేశ్వరరావు ధర్మనిధికి అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆధ్యాత్మిక ప్రవచన కర్త మరదాప కోటేశ్వరరావు, నేతలు యెండూరి సత్యనారాయణ, యరగళ్ళ వెంకటేశ్వరరావు, అబ్బూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టును ఢీకొన్న లారీ

కొల్లూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : లారీ బ్రేకులు విఫలం కావడంతో పంట కాల్వ కల్వర్టును ఢీకొన్న సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని దోనేపూడి శివారు ఆలపాటినగర్ దగ్గర వెల్లటూరు నుంచి కొల్లూరు వస్తున్న లారీకి బ్రేకులు విఫలం కావడంతో డ్రైవర్ అప్రమత్తమై వేగాన్ని నియంత్రించి పంట కాల్వ కల్వర్టును ఢీకొట్టాడు. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ప్రమాదంలో కల్వర్టు, లారీ పాక్షికంగా దెబ్బతిన్నాయి.

కొత్త రూట్‌లలో బస్సులు ఏర్పాటు చేయాలి

- రవాణ శాఖ మంత్రికి వేగేశన వినతి



కొత్తరూట్‌లలో బస్సులు ఏర్పాటు చేయాలంటూ రవాణా శాఖమంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల డిపో పరిధిలోని కొత్త రూట్‌లలో బస్సుల ఏర్పాటుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2022లో కొత్తగా ఏర్పాటైన జిల్లాకు బాపట్ల కేంద్రంగా మారిందని, అయితే ప్రజలు నుంచి డిమాండ్ పెరిగినప్పటికి జిల్లా హెడ్‌క్వార్టర్స్ అంటే బాపట్ల నుంచి స్టేట్ హెడ్‌క్వార్టర్స్ ఇతర ముఖ్య ప్రాంతాలకు బస్సుల ఫ్రీక్వెన్సీ, సర్వీస్‌ల ఫ్రీక్వెన్సీని ఇంతవరకు పెంచలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు కల్పించాలని మంత్రిని ఎమ్మెల్యే వేగేశన కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వంతెన నిర్మాణానికి రూ.6.40 కోట్లు మంజూరు

- త్వరలో పనులు ప్రారంభం
- పంతాని మురళీధరరావు



వంతెన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న మురళీధరరావు, పంచాయతీ, డ్రెయినేజీ అధికారులు

రేపల్లె, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి) : నిజాంపట్నం మండలం చెక్కావారిపాలెం కొమరవోలు డ్రెయిన్‌పై ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న వంతెన నిర్మాణానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రూ.6.40 కోట్ల నిధులు మంజూరు చేశారని కృష్ణా, పశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధర రావు అన్నారు. చెక్కావారిపాలెం-కొమరవోలు ఆర్ అండ్ డ్రెయిన్ ఓల్డు కోర్సు వంతెన నిర్మాణానికి బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె మెయిన్ డ్రెయిన్‌పై వంతెన నిర్మాణం ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉందన్నారు. ఎన్నో ఏళ్ళుగా వంతెన నిర్మాణానికి ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూశారని, మంత్రి అనగాని ప్రత్యేక దృష్టిసారించి నిధులు మంజూరు చేయించారన్నారు. చుట్టు ప్రక్కల రొయ్యల చెరువులు ఉండటం వల్ల కొంతమేర ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందని, వాటిని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించటం జరిగిందన్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ప్రజ్జం, కళ్ళిఫలం, గరువుపాలెం, బొర్రావారిపాలెం గ్రామాల పరిధిలోని ప్రజల రాకపోకలకు సుగమం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈ రాంబాబు, తహసీల్దార్ షాకీర్ పాషా, వీఆర్‌వోలు, నీటి పారుదల శాఖాధికారులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై ఫిర్యాదు చేస్తాం : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లలితకుమారి

భట్టిప్రోలు (కొల్లూరు), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సమాచారాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియపరచకుండా ప్రొటోకాల్ నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ దావూరి లలితకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాలకు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు తెలియపరచలేదని, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వేగంగా వెళ్లే విధంగా ప్రజా ప్రతినిధులు సహకరిస్తారని, ఆ విషయాన్ని అధికారులు గ్రహించాలన్నారు. డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరు రాజకీయ నాయకులు చెబితే కాని ఇవ్వరా అని ఏపీఎం శ్రీమన్నారాయణను ఎంపీపీ ప్రశ్నించారు. అటువంటిదేమీ లేదని డ్వాక్రా సంఘ సభ్యులు తీర్మానం చేసిన వెంటనే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఏపీఎం సమాధానమిచ్చారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై ఎంపీపీ మండిపడ్డారు. ఎంపీడీవో ఎస్.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ ఎ.పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎదుగుదలపై పర్యవేక్షణ



చిన్నారుల ఎత్తు, బరువు కొలతలు నమోదు చేయిస్తున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మి

కొల్లూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారుల ఎదుగుదలను సూపర్‌వైజర్ విజయలక్ష్మి పర్యవేక్షించారు. కొల్లూరులోని 1, 14 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ రోజులో భాగంగా 0-3 సంవత్సరాల చిన్నారుల తల్లిదండ్రులతో సూపర్‌వైజర్ బుధవారం సమావేశం నిర్వహించారు. చిన్నారుల ఎత్తు, బరువులను నమోదు చేయించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పిల్లలు ఎత్తు, బరువులను కొలిచి శారీరక వృద్ధిని నమోదు చేసి తీసుకోవాల్సిన చర్యలను తల్లిదండ్రులకు సూచిస్తామన్నారు. రెండు సంవత్సరాల వయసు లోపు చిన్నారులకు పోషకాహార లోపం ఉంటే ఆరోగ్య కేంద్రాలకు తీసుకువెళ్లాలని చెప్పారు. అనంతరం కేంద్రాల్లో ఉన్న వస్తువులతో చిన్నారులకు ఆట పాటల విద్యను అందించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వనజ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్

భట్టిప్రోలు (కొల్లూరు), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. మండల పరిధిలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆంగ్ల ఉపాధ్యాయుడు బి.హరికృష్ణ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి తీసేందుకు, రాబోయే పదో తరగతి పరీక్షల్లో వారి ప్రతిభ పాటవాలు బయట పెట్టేందుకు ఈ గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్ నిర్వహణ కోసం దాతల సాయం కోరడంతో పూర్వ విద్యార్థి నల్లూరి శ్రీకాంత్ రూ.18 వేలు అందించారు. ఆ నగదుతో పోటీ పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ఎం మోహనరావు తెలిపారు. దాత మాట్లాడుతూ పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు వాకా శృతి హాసిని, పంచుమర్తి కుసుమకుమారి, రాయన సాయినాగశ్రీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందోలు పంచాయతీ కార్యదర్శి సుజాతకు సన్మానం

పిట్టలవానిపాలెం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా చందోలు ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు పొందిన సుజాతను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎ.ఏలీషాబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ బి.మధుసూదనరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఎ.ప్రసాదరావు, డీవీ శివకుమార్, డి.పద్మావతి, కె.సువర్చలాదేవి, షేక్ రబ్బానీ, కె.శ్రీనివాసరావు, కె.గోపీకృష్ణ, ఎ.నందకుమార్, రాధ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







నగరవనంలో.. శిల్ప సోయగం

గుంటూరు సమీపంలోని పేరేచర్లలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నగరవనం పర్యాటకులకు ఆహ్లాదం పంచుతోంది. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన ఈ వనం ప్రస్తుతం జంతు శిల్పాలతో అడవిలోనే ఉన్నామా అనే విధంగా పర్యాటకులకు కనువిందు చేస్తోంది. నగరవనంలోకి అడుగు పెడితే పులులు..ఏనుగులు..కొండచిలువ.. తోడేళ్ళు.. జింకలు.. బల్లులు కనిపిస్తాయి.మొదటిసారి వాటిని చూస్తే అవి నిజంగా ఉన్నాయేమో అనిపిస్తుంది. కానీ అవి శిలలపై చెక్కిన శిల్పాలు. బొమ్మలే కానీ కళాచాతుర్యంతో జీవం పోశారు. ఆహ్లాదం కోసం అక్కడకు వెళ్లే అనేకమందికి ప్రస్తుతం అవే కనువిందు చేస్తున్నాయి.అటవీశాఖ అధికారుల ఆలోచనకు అందరి ప్రశంసలు వస్తున్నాయి.

-గుంటూరు, ఆంధ్రజ్యోతి








వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన తమిళనాడు బృందం

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్ర వ్యవసాయ ఉన్నతాధికారి బాల సౌందరి టీం లీడర్‌గా ఉన్న నలుగురు సభ్యుల బృందం జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన ఈ ఉన్నధికారుల బృందం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. మంగళగిరిలోని సమీకృత వ్యవసాయ


లాంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న తమిళనాడు ఉన్నతాధికారుల బృందం

పరీక్ష కేంద్రంతో పాటు, పొన్నూరు, తాడికొండ, వట్టిచెరుకూరు మండలాల్లోని గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం పథకాలైన పొలంపిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం, ఈ క్రాప్‌లో పంటల నమోదు, కౌలు రైతులకు రుణ విధానం, వడ్డీ లేని రుణాలు తదితర వాటి మార్గదర్శకాలు, నియమ నిబంధనలు అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు విధానంలోని ఆదాయ, వ్యయాల వివరాలను సేకరించారు. బీజా మృతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతముల తయారీ విధానంను వారికి ప్రకృతి వ్యవసాయ టీం చూపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయం నుంచి డీడీ వెంకటేశ్వరరావు, ఏడీ ఆచారి, జిల్లా ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రులను ప్రభావితం చేస్తే చర్యలు

- ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- కృష్ణా - గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల ఆర్వో నాగలక్ష్మి

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): 'పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నది. ఎవరూ పట్టభద్రులైన ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు చేపట్టొద్దు. అలా చేస్తే వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద కఠిన చర్యలు చేపడతాం.' అని గుంటూరు-కృష్ణా జిల్లాల నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఆమె ఏఆర్వో షేక్ ఖాజా వలితో కలిసి కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఓటర్లు పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఉన్నారని, ఒక్కో పట్టణంలో నాలుగు నుంచి ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి ఎలక్షన్ కోడ్ అమలుని పర్యవేక్షిస్తున్నామన్నారు. సభలు, సమావేశాలు ఇతర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరన్నారు. ఇందుకోసం ఏఆర్వో కార్యాలయాల్లో సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తామన్నారు. ఎమ్మెల్సీ ఓటు వేయడంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు ఏ అభ్యర్థికి అయినా 50 శాతం ప్రాధాన్య ఓట్లు వచ్చేంత వరకు కొనసాగుతుందన్నారు. తొలి ప్రాధాన్య ఓట్లలో ఎవరికి 50 శాతం ఓట్లు దాటకపోతే అతి తక్కువ సంఖ్యలో


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో నాగలక్ష్మి, పక్కన ఏఆర్వో ఖాజావలి

ఓట్లు వచ్చిన అభ్యర్థికి వచ్చిన ఓట్లను షేరింగ్ చేస్తూ ఎలిమినేట్ చేసుకుంటూ పోతామన్నారు.

ఎమ్మెల్సీ ఓటు వేయడం ఎలా..

- ఓటు వేసే సమయంలో పీవో వంకాయ రంగు స్కెచ్ పెన్నుని బ్యాలెట్ పేపర్‌తో సరఫరా చేస్తారు. దానిని వినియోగించే ఓటరుకు ప్రాధాన్యాలను ఇవ్వాల్సి ఉంటుంది. మరే ఇతర పెన్ను, పెన్సిల్ వినియోగించరాదు.
- ఎంతమంది అభ్యర్థులకు అయినా ఓటు వేయొచ్చు. అయితే ఒక అభ్యర్థికి ఒక ప్రాధాన్య ఓటు మాత్రమే అంకెల ద్వారా ఇవ్వాలి. ఒక అభ్యర్థికే ఓటు వేయదలిస్తే 1 మాత్రమే నమోదు చేయాలి. ఉదాహరణకు నలుగురు అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వదలిస్తే 1, 2, 3, 4 అని నెంబర్లు ఇవ్వాలి. 1 ప్రాధాన్య ఓటు వేసి 2వ ప్రాధాన్యం ఇవ్వకుండా 3, 4 ఇస్తే ఆ ఓటు చెల్లదు. అభ్యర్థి పేరకు ఎదురుగా ఒక అంకె మాత్రమే వేయాలి.
- రోమన్ అంకెలలో అయినా ప్రాధాన్య ఓటుని పేర్కొనవచ్చు.
- అంకెకి సున్నా చుట్టడం, పక్కన చుక్క పెట్టడం, బ్రాకెట్ పెట్టడం వంటివి చేయరాదు.
- బ్యాలెట్ పేపర్‌పై ఎలాంటి సంతకం, వేలిముద్ర వేయరాదు.

పోలింగ్ స్టేషన్ల సంఖ్య

జిల్లా	ప్రతిపాదిత స్టేషన్లు	అనుబంధ స్టేషన్లు	మొత్తం
గుంటూరు	118	31	149
పల్నాడు	73	17	90
బాపట్ల	28	6	34
ఏలూరు	20	1	21
ఎన్‌టీఆర్	101	11	112
కృష్ణా	76	1	77

ఓటర్ల సంఖ్య ఇలా...

జిల్లా	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
గుంటూరు	62277	45318	18	107613
బాపట్ల	15292	9150	5	24447
పల్నాడు	37381	19129	4	56964
ఏలూరు	9858	6218	1	16077
కృష్ణా	35378	27807	5	63190
ఎన్‌టీఆర్	45540	32685	13	78238

కుంభమేళాకు ఆర్టీసీ స్పెషల్ బస్సు

- టిక్కెట్ ధర రూ. 8,300

గుంటూరు, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): గుంటూరు నుంచి మహా కుంభమేళాలో పుణ్య స్నానాల కోసం (ప్రయాగరాజ్)కు వెళ్ళే వారి కోసం ఆర్టీసీ గుంటూరు-2 డిపో అధికారులు స్పెషల్ హైటెక్ (2+2) పుష్ బ్యాక్ సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పించారు. మొత్తం 8 రోజుల యాత్రతో ప్రత్యేక సర్వీసును ఏర్పాటు చేసినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11న గుంటూరు బస్టాండ్‌లో ఉదయం 10 గంటలకు బస్సు బయల్దేరుతుందన్నారు. మొత్తం 8 రోజుల్లో తొలి రోజు గుంటూరు నుంచి బయల్దేరి రెండో రోజు సాయంత్రానికి కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటుందన్నారు. మూడో రోజు మొత్తం ప్రయాగరాజ్‌లో బస చేసి పుణ్య స్నానాలు ఆచరించి, 4వ రోజు రాత్రికి అయోధ్య చేరేందుకు బయల్దేరుతుం దన్నారు. 5వ రోజు ఉదయం అయోధ్య చేరుకొని, బాలరాముని దర్శించుకొని, సాయంత్రానికి వారణాసి బయల్దేరుతుందని ఆరో రోజు ఉదయం వారణాసి చేరుకొని, ఆ రోజు వారణాసిలో బస చేసి ఏడో రోజు ఉదయం వారణాసి నుండి బయలు దేరి ఎనిమి దివ రోజు రాత్రికి గుంటూరు చేరుకుంటుం దన్నారు. ఈ సర్వీస్ కు 91927 ఆన్‌లైన్ సర్వీస్ నంబర్ ద్వారా రిజర్వేషన్ చేసుకొనే అవకాశం కూడా ఉందని డీఎం తెలిపారు. 10 కిలోమీటర్లు లోపు 35 మంది ప్రయాణికులు ఒకే చోటు నుండి బయల్దేరితే బస్సు అక్కడికి పంపటం జరుగుతుందన్నారు. ఒక్కో టికెట్ ధర రూ. 8300 మాత్రమే నని, ఇతర ఖర్చులు, భోజనం, వసతి ఖర్చులు ఎవరి ఖర్చులు వారే భరించాల్సి ఉంటుందన్నారు. వివరములకు 7382897459, 7382896403, 7382894613 సంప్రదించాలన్నారు.



సేద్యానికి.. డ్రోన్లు

5వ పేజీ తరువాయి)

ఉపయోగకరమని ప్రభుత్వం భావిస్తోంది. రోజుకు దాదాపు పదిహేను ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సస్యరక్షణ చేపట్టే అవకాశం ఉంది. డ్రోన్ల సేవలను గరిష్ఠంగా ఉపయోగించుకుంటే సమయం ఆదాతో పాటు కూలి ఖర్చులు రైతులకు మిగులుతాయి.

ఇది తొలి అడుగుగానే...

సేద్యమే ప్రధాన రంగంగా ఆధారపడిన ఉమ్మడి గుంటూరు జిల్లాలో తొలుత మండలానికి ఓ యూనిట్‌గా డ్రోన్ల వినియోగం అనేది తొలి అడుగుగానే వ్యవసాయశాఖ చెబుతోంది. బాపట్ల జిల్లాలో ఇప్పటికే 35 యూనిట్లకు సంబంధించి గ్రూపుల ఎంపిక పూర్తయింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా మండలానికి ఓ గ్రామాన్ని యూనిట్‌గా ఎంపిక చేసి గ్రూపుల ఎంపికను కూడా ఓ కొలిక్కి తెచ్చారు. గ్రూపు సభ్యుల చేత బ్యాంకు ఖాతాలు తెరిచే ప్రక్రియ కూడా పూర్తి చేశారు.

దశలవారీగా సాంకేతికత..

దశల వారీగా వ్యవసాయంలో టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగుకు సాంకేతిక హంగులు అద్దే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యంగా ప్రకృతి విపత్తులకు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని నేరుగా రైతు చెంతకే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ చెబుతోంది. పిడుగుపాటుకు గురై మరణించే వారిలో అత్యధికులు రైతులే. ముందస్తు సమాచారంతో అప్రమత్తం ఒక్క సాంకేతికతతోనే సాధ్యమవుతుందని ఆ దిశగానే రాబోయే రోజుల్లో చర్యలు ఉండనున్నాయని ప్రభుత్వం అంటోంది.

రైతులకు సాయం.. ఉపాధి

డ్రోన్లను ఆపరేట్ చేసే వ్యక్తికి ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత ఉండాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. పైలెట్‌కు సపోర్టింగ్ స్టాఫ్ కూడా కావాల్సి ఉంటుంది. వీరికి నెలవారీ ఇచ్చే జీతాన్ని డ్రోన్లకు వచ్చే నామమాత్రపు అద్దెతో పాటు ప్రభుత్వం కూడా కొంత భరించనుంది. దశల వారీగా డ్రోన్లను పెద్దఎత్తున ప్రవేశపెట్టాలనే తలంపుతో ప్రభుత్వం ఉండడంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు ఐదు వేల మందికి వీటి నిర్వహణ నిమిత్తం ఉపాధి దొరకనుంది. సాంకేతికత విధానం రైతులకు పూర్తి స్థాయిలో అవగతమయ్యే వరకు వీరి అవసరం ప్రతి దశలో ఉండనుంది. దీంతో అటు రైతులకు సేద్యం లాభసాటిగా మారడంతో పాటు ఇటు గ్రామాల్లో నిరుద్యోగ సమస్యకు కొంతమేర పరిష్కారం చూపేలా ప్రభుత్వం అడుగులేస్తోంది. గ్రూపులో సభ్యులుగా ఉండే రైతులు కాకుండా మరో ఐదుగురితో కమిటీ ఏర్పాటు చేస్తారు. వీరిలో ఒకరు డ్రోన్ పైలెట్‌గా ఉండగా అతనే కన్వీనర్‌గా కూడా ఉండనున్నారు. ఇంకొకరు కో కన్వీనర్‌గా, మరో ఇద్దరు సభ్యులుగా కమిటీలో వ్యవహరిం చనున్నారు. పైలెట్‌గా విధులు నిర్వహించే వ్యక్తికి ఇంటర్మీడియట్ చదువును తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిం ది. ప్రస్తుతం ఈ పైలెట్ లకు శిక్షణ ఇచ్చే కార్య క్ర మంపై వ్యవసా య శాఖ దృ ష్టి సారిం చింది.

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

గుంటూరు (విద్య) ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నేటి నుంచి జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ ప్రారంభం కానున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ నాగభూషణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజ్ఞాన్ మహోత్సవ్ పోటీల విజేతలకు రూ.15 లక్షలకు పైగా బహుమతులను అందజేస్తామని తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా ఇండియన్ సింగర్, మ్యూజిక్ కంపోజర్ డాక్టర్ సాలూరి కోటేశ్వరరావు (కోటి), ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్ఎస్ థమన్, గౌరవ అతిథిగా మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి హాజరవుతారని వెల్లడించారు. రెండో రోజు కార్యక్రమానికి ఇండియన్ యాక్టర్, డైరక్టర్, స్క్రీన్ రైటర్, హీరో విశ్వక్ సేన్, హీరోయిన్ ఆకాంక్ష శర్మ, యాక్టర్ అభిమన్యు సింగ్ విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. చివరి రోజు జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ డైరక్టర్, స్క్రీన్ రైటర్ కేఎస్‌రవీంద్ర (బాబీ), 2024 పారా లింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డు గ్రహీత రుబినా ఫ్రాన్సిస్ రానున్నారని తెలియజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూర పాటి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొంటారని వీసీ తెలిపారు.



విజ్ఞాన మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్న విద్యార్థులు

ఆరు జిల్లాల్లో.. అనుమతులంటే ఎలా?

- సతమతమవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు
- ఏక గవాక్ష విధానంలో గుంటూరులోనే ఇవ్వాలని వినతి

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఇతర ప్రచార కార్యక్రమాలు చేసుకోవడానికి అభ్యర్థులకు పెద్ద చిక్కు వచ్చి పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిన కారణంగా ప్రస్తుతం ఈ నియోజకవర్గం ఆరు జిల్లాల పరిధిలో ఉన్నది. దీంతో ఆయా జిల్లాలకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. ఎన్నికలకు మరో నెల సమయం కూడా లేకపోవడంతో తమ సమయం అంతా ఈ అనుమతులు తీసుకోవడానికే సరిపోతుందని ఇప్పటికే నామినేషన్ వేసిన అభ్యర్థులు, మరో రెండు, మూడు రోజుల్లో దాఖలు చేయబోతున్న క్యాండేట్లు వాపోతున్నారు. ఈ విషయంలో నిబంధనలను ఎన్నికల సంఘం సడలించాలని కోరుతున్నారు.

గతంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మాత్రమే ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉండేది. దాంతో అప్పట్లో అనుమతులు రెండు చోట్ల తీసుకొంటే సరిపోయేవి. ఇప్పుడు అలా కాదు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణ, ఎన్‌టీఆర్, ఏలూరు జిల్లాల అధికారుల అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. గత నెల చివరి వారంలోనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఈసీ ఆదేశాల మేరకు ఆ రోజు నుంచి సాదారణ ఎన్నికల వలే ప్రవర్తన నియమావళిని అధికారులు పకడ్బందీగా అమలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడగడం, బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీల తొలగింపు వంటివి పూర్తి చేశారు. బుధవారం సాయంత్రం వరకు నలుగురు నామినేషన్లు వేశారు. ఇంకా మరో ఐదు రోజుల సమయం ఉన్నందున ఆయా జిల్లాల నుంచి మరికొందరు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నది.

కాగా ఆయా అభ్యర్థులు ఎన్నికల ప్రచార కార్యక్రమాల కోసం అనుమతులు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి అయిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ప్రతీ జిల్లాలో ఏఆర్వో(డీఆర్వో/ఎస్‌డీసీ)ల వద్దకు వెళ్లి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు. అక్కడ ఏకగవాక్ష విధానంలో అనుమతులు ఇస్తారని పేర్కొంటున్నారు. అయితే ఆరు జిల్లాల్లో తీసుకోవాలంటే చాలా కష్టమౌతుందని, దీనికే రెండు, మూడు రోజుల సమయం పడుతున్నందున నిబంధనలను సడలించాలని కోరుతున్నారు. ఈ మేరకు బుధవారం ఎల్ రాజగోపాల్ అనే వ్యక్తి కలెక్టరేట్‌కు వచ్చి ఆర్వో నాగలక్ష్మికి ఫిర్యాదు అందజేశారు.

పల్లె ప్రజల దాహం తీరేనా..?

- వినియోగంలో లేని ట్యాంకులు
- ఈ వేసవికైనా తాగునీరు అందేనా
- ఎదురుచూస్తున్న స్థానికులు

వేటపాలెం (చీరాలటౌన్), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : వేసవికి ముందే పల్లె గ్రామాల ప్రజల గొంతులు ఎండుతున్నాయి. వేటపాలెం మండల పరిధిలోని గ్రామీణ ప్రజలు వేసవి దాహార్తిపై ఆందోళన చెందుతున్నారు. వేసవి సమీపిస్తున్న క్రమంలో ఎండలు మండుతాయి. అలాగే భూగర్భ జలాలు ఇంకుతున్న నేపథ్యంలో తాగునీటి ఎద్దడి అధికంగానే ఉంటుంది. గ్రామాల్లో వాటర్ ట్యాంకులు మరమ్మతులకు గురై కొన్నిచోట్ల, వాడకంలో లేవు. లక్ష్మీపురంలో ఏకంగా ప్రారంభమే కాక స్థానికులు తిప్పలు పడుతున్నారు. ఇదే తరహా సమస్య దాదాపుగా మండలం మొత్తం ఉంది.

దేశాయిపేట గ్రామంలో పంచాయతీ పరిధిలో ఇప్పటికే ఒక ట్యాంకర్ వాడకంలో ఉంది. అయితే గ్రామం విస్తీర్ణం అధికంగా ఉండడంతో ఉన్న ట్యాంకర్ సరిపడక సుమారు పదేళ్ల కిందట పంచాయతీ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. అయితే అందుకు సంబంధించిన బోరును సమీపంలోని అనువైన స్థలంలో వేయడంతో వివిధ కారణముల చేత ఆ స్థలం వివాదంలో చిక్కుకుంది. దీంతో పదేళ్ల దాటిన సంబంధిత అధికారులు గానీ పాలకులు గానీ



విఘ్నేశ్వర కాలనీలో వినియోగంలో లేని వాటర్ ట్యాంక్



లక్ష్మీపురంలో ప్రారంభం కాని వాటర్ ట్యాంక్



రామన్నపేటలో వినియోగంలో లేని వాటర్ ట్యాంక్

బోరును ఏర్పాటు చేయలేక పోయారు. దీంతో దాదాపుగా ట్యాంకర్ చుట్టూ చిల్లచెట్లు, ముళ్లతో శిధిలావస్థకు చేరుతుంది. ఈ నేపథ్యంలో నెలకొన్న సమస్య కారణంగా గ్రామస్థులు తాగు నీటికి అవస్థలు పడుతున్నారు. పైగా వేసవి సమీపించనుంది. దీంతో అధికారులు తాగునీటి అందించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు. అలాగే లక్ష్మీపురం ప్రజలకు తాగునీరు అందించే క్రమంలో అధికారులు రక్షిత మంచినీటి సరఫరా పథకం నిధుల నుంచి జాతీయ రహదారి సమీపంలో వాటర్ ట్యాంకును నిర్మించారు. అయితే ఇది పూర్తయి నెలలు కావస్తున్నా అధికారులు వాడకంలోకి తీసుకురాలేపోయారని ప్రజలు వాపోతున్నారు. ఈక్రమంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో ట్యాంకులు విధిగా శుభ్రపరచడంలో సిబ్బంది కొంత నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మరికొన్ని చోట్ల రోడ్లకు ఒకవైపు మాత్రమే తాగునీటి పైపులు వేయడంతో పక్క బజారులకు ట్యాపులు అమర్చక పోవడంతో తిప్పలు పడుతున్నారు. ఈక్రమంలో ట్యాంకులను విధిగా శుభ్రపరచి, పైపులైన్‌లతో ట్యాపులు అమర్చాలని కోరుతున్నారు. అలాగే స్వచ్ఛమైన తాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

మంత్రి ఆదేశాలతో విద్యుత్ లైన్ విస్తరణ

పంగులూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జాగర్లమూడివారిపాలెం గ్రామ ఎస్టీ కాలనీ వరకు విద్యుత్ లైన్ విస్తరణ పనులకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు విద్యుత్ లైన్ విస్తరణ పనుల కోసం రూ.2.70లక్షల అంచా వ్యయంతో పనులు చేపట్టేందుకు అద్దంకి ఈఈ మస్తానరావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గ్రామంలోని రక్షిత మంచినీటి ట్యాంక్ సమీపంలో నివశించే 12 ఎస్టీ కుటుంబాలు బొమ్మనంపాడు వైపు వెళ్లే రహదారి పక్కన కొన్నేళ్ల కిందట ప్రభుత్వం తమకు కేటాయించిన నివేశన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని మూడేళ్లుగా జీవనం సాగిస్తున్నారు. తాము నివా సం ఉండే ప్రదేశంలో విద్యుత్ సౌకర్యం లేక పోవడంతో దూరంగా



నివాసాల విద్యుత్ కోసం ఎదురు బొంగులతో ఏర్పాటు చేసుకున్న సర్వీస్ వైరు



జేవీపాలెం ఎస్టీ కాలనీ వరకు విద్యుత్ లైన్ విస్తరణ కోసం నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు అందిస్తున్న ఈఈ మస్తానరావు

ఉన్న విద్యుత్ లైన్ నుంచి వెదురు బొంగులు బాతుకుని సర్వీసు వైరు ఏర్పాటు చేసుకుని విద్యుత్ వినియోగించుకుంటున్నారు. గత నెల 18న గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించేందుకు గ్రామానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి ఎస్టీ కాలనీ వాసులు తాము నివశిస్తున్న ప్రాంతానికి విద్యుత్ లైన్ లేక తాము పడుతున్న ఇబ్బందులు ఏకరువు పెట్టారు. కాలనీ వాసుల విద్యుత్ సమస్యను గుర్తించిన మంత్రి గొట్టిపాటి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత అధికారులు విద్యుత్ లైన్ విస్తరణకు శ్రీకారం చుట్టారు.

రోడ్ల మరమ్మతులతో తీరిన ప్రయాణ కష్టాలు



నాడు

వైసీపీ పాలనలో రోడ్డు దుస్థితి



నేడు

టీడీపీ కూటమి ప్రభుత్వ చొరవతో రూపుదిద్దుకున్న రోడ్డు

అడుసుమల్లి(పర్చూరు), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ పాలనలో రోడ్లు అధ్వానంగా మారాయి. రోజూ వాహనదారులు నరకప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ప్రధాన రోడ్డు సైతం పాడై మరమ్మతులకు నోచుకోక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసేందుకు ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో వాహనదారు ప్రయాణ కష్టాలు తీరాయి. ఇచ్చిన హామీ మేరకు రోడ్ల మరమ్మతు పనులు చకచకా జరుగుతున్నాయి. దీంతో నిన్నటి వరకూ పర్చూరు - గుంటూరు ఆర్అండ్‌బీ రోడ్డులోని అడుసుమల్లి సమీపంలోని కల్వర్టుపై రోడ్డు పూర్తిస్థాయిలో దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది. రోడ్డును అభివృద్ధి చేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై వాహనదారులు హుషారుగా రాకపోకలు సాగిస్తున్నారు.

సేద్యానికి.. డ్రోన్లు

(5వ పేజీ తరువాయి)

ఉపయోగకరమని ప్రభుత్వం భావిస్తోంది. రోజుకు దాదాపు పదిహేను ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సస్యరక్షణ చేపట్టే అవకాశం ఉంది. డ్రోన్ల సేవలను గరిష్ఠంగా ఉపయోగించుకుంటే సమయం ఆదాతో పాటు కూలి ఖర్చులు రైతులకు మిగులుతాయి.

ఇది తొలి అడుగుగానే...

సేద్యమే ప్రధాన రంగంగా ఆధారపడిన ఉమ్మడి గుంటూరు జిల్లాలో తొలుత మండలానికి ఓ యూనిట్‌గా డ్రోన్ల వినియోగం అనేది తొలి అడుగుగానే వ్యవసాయశాఖ చెబుతోంది. బాపట్ల జిల్లాలో ఇప్పటికే 35 యూనిట్లకు సంబంధించి గ్రూపుల ఎంపిక పూర్తయింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా మండలానికి ఓ గ్రామాన్ని యూనిట్‌గా ఎంపిక చేసి గ్రూపుల ఎంపికను కూడా ఓ కొలిక్కి తెచ్చారు. గ్రూపు సభ్యుల చేత బ్యాంకు ఖాతాలు తెరిచే ప్రక్రియ కూడా పూర్తి చేశారు.

దశలవారీగా సాంకేతికత..

దశల వారీగా వ్యవసాయంలో టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగుకు సాంకేతిక హంగులు అద్దే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యంగా ప్రకృతి విపత్తులకు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని నేరుగా రైతు చెంతకే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ చెబుతోంది. పిడుగుపాటుకు గురై మరణించే వారిలో అత్యధికులు రైతులే. ముందస్తు సమాచారంతో అప్రమత్తం ఒక్క సాంకేతికతతోనే సాధ్యమవుతుందని ఆ దిశగానే రాబోయే రోజుల్లో చర్యలు ఉండనున్నాయని ప్రభుత్వం అంటోంది.

రైతులకు సాయం.. ఉపాధి

డ్రోన్లను ఆపరేట్ చేసే వ్యక్తికి ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత ఉండాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. పైలెట్‌కు సపోర్టింగ్ స్టాఫ్ కూడా కావాల్సి ఉంటుంది. వీరికి నెలవారీ ఇచ్చే జీతాన్ని డ్రోన్లకు వచ్చే నామమాత్రపు అద్దెతో పాటు ప్రభుత్వం కూడా కొంత భరించనుంది. దశల వారీగా డ్రోన్లను పెద్దఎత్తున ప్రవేశపెట్టాలనే తలంపుతో ప్రభుత్వం ఉండడంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు ఐదు వేల మందికి వీటి నిర్వహణ నిమిత్తం ఉపాధి దొరకనుంది. సాంకేతికత విధానం రైతులకు పూర్తి స్థాయిలో అవగతమయ్యే వరకు వీరి అవసరం ప్రతి దశలో ఉండనుంది. దీంతో అటు రైతులకు సేద్యం లాభసాటిగా మారడంతో పాటు ఇటు గ్రామాల్లో నిరుద్యోగ సమస్యకు కొంతమేర పరిష్కారం చూపేలా ప్రభుత్వం అడుగులేస్తోంది. గ్రూపులో సభ్యులుగా ఉండే రైతులు కాకుండా మరో ఐదుగురితో కమిటీ ఏర్పాటు చేస్తారు. వీరిలో ఒకరు డ్రోన్ పైలెట్‌గా ఉండగా అతనే కన్వీనర్‌గా కూడా ఉండనున్నారు. ఇంకొకరు కో కన్వీనర్‌గా, మరో ఇద్దరు సభ్యులుగా కమిటీలో వ్యవహరించనున్నారు. పైలెట్‌గా విధులు నిర్వహించే వ్యక్తికి ఇంటర్మీడియట్ చదువును తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈ పైలెట్‌లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమంపై వ్యవసాయశాఖ దృష్టి సారించింది.

ఆ కారులో ఏముంది?

తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్‌కు డ్రైవర్, ముగ్గురు మహిళల తరలింపు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఈపురుపాలెం స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి ఓ కారును ఎస్ఐ చంద్రశేఖర్ ఆపి తనిఖీలు నిర్వహించారు. చీరాల నుంచి బాపట్లవైపు వెళ్తున్న కారును ఆపి డిక్కీని పరిశీలించిన అనంతరం కారుతో సహా డ్రైవర్, ముగ్గురు మహిళలను స్టేషన్‌కు తరలించారు. కారులో గంజాయిని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం కారణంగానే తనిఖీ చేసినట్లు ప్రజలు భావిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎర్రయ్య

ఇంటర్ ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

చీరాలటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ప్రయోగ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి పీ.ఎర్రయ్య అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రయోగ పరీక్షలైన జనరల్ సబ్జెక్టులకు ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు 49 కేంద్రాల్లో జరుగుతాయని వివరించారు. పరీక్షల ప్రత్యేక అధికారి ఎల్. కోదండరామ్ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్నేహలత, సైన్స్ అధ్యాపకులు వివిధ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

8న లోక్ అదాలత్

అద్దంకి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 8వ తేదీన స్థానిక కోర్టు భవనాల సముదాయంలో జరుగుతుందని సీనియర్ సివిల్ న్యాయాధికారి, మండల న్యాయసేవధికారి సంస్థ చైర్మన్ నాగవెంకటలక్ష్మి తెలిపారు. రాజీ చేయదగిన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, కుటుంబ, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు ఈ అ వకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హెల్మెట్‌లు విధిగా ధరించాలి



వాహనచోదకులతో మాట్లాడుతున్న సీఐ సుబ్బరాజు

అద్దంకి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సీఐ సుబ్బరాజు అన్నారు. పట్టణంలోని భవానీ సెంటర్‌లో బుధవారం సీఐ సుబ్బరాజు వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనచోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎస్సై రవితేజ తదితరులు ఉన్నారు.

ఈపూరుపాలెం : హెల్మెట్‌లు ధరించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని వివరించారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబానికి ఎంతో అవసరమని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

వేటపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ముందుంటుందని పలువురు వక్తలు అన్నారు. బుధవారం వేటపాలెం మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం సబ్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఈఈ యూనియన్-1104 నుంచి సుమారు 10 మంది ఎల్.కొండయ్య ఆధ్వర్యంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘంలో సభ్యత్వం పొందారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాజాభూషణం అధ్యక్షత వహించగా, నాయకులు మాట్లాడుతూ సంఘం బలోపేతంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ఎస్ఆర్‌కే ప్రసాద్, డిస్కం అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి, జిల్లా అడ్‌హక్ కమిటీ చైర్మన్ శౌరి రాజు, కళాధరరావు, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు.

11 మందికి వృత్తి నైపుణ్య పురస్కారాలు



పురస్కార గ్రహీతలతో రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం సింగరకొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో 11 మందికి వృత్తి నైపుణ్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. సమాజంలో అన్ని వృత్తులవారు సమానమన్నారు. వీరపల్లి వెంకటేశ్వర్లు (నాయీబ్రాహ్మణ), బత్తుల ఆంజనేయులు (ఆర్టిస్ట్), వెంకటేశ్వరరావు (టైలర్), సుందరరావు (చర్మకార), కోలకలూరి నాగేశ్వరరావు (స్వర్ణకార), పొలంరాజు మారుతి (ఎలక్ట్రీషియన్), కోటేశ్వరావు (చిరువ్యాపారి), శివన్నారాయణ (రైతు), చెన్నుపల్లి అంజిబాబు (రజిక), బడే సాహెబ్ (మేకప్ ఆర్టిస్ట్), అంబలగిరి వెంకటరావు (కుమ్మరి) వీరిని రోటరీ సభ్యుడు అన్నంగి సుబ్బారావు మనుమడు అభిరామ్ పుట్టిన రోజు సందర్భంగా నూతన వస్త్రాలు, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శు వీరయ్య, సుధాకరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, వీ రవల్లి సుబ్బారావు(రుద్రయ్య) పాల్గొన్నారు.

అత్తపై కోడలి తమ్ముడు దాడి

కేసు నమోదు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : అక్కను వేధిస్తున్నారని అక్క అత్తను అర్ధరాత్రి సమయంలో దాడిచేసి గాయపరచిన ఘటన గత మంగళవారం అర్ధరాత్రి మండల పరిధిలోని ఈపూరుపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల మండలం వెదుళ్లపల్లికి చెందిన చాందిని ఈపూరుపాలెంకు చెందిన కరిముల్లా సుమారు 15 ఏళ్ల కిందట ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. అయితే వీరికి కొంతకాలంగా వివాదాలు జరుగుతుండడంతో అక్క అత్త షేక్ నూరాపై కోడలి తమ్ముడు సతీష్, మరి కొందరి సహాయంతో ఇంట్లోకి చొరబడి ముఖానికి మాస్కులు వేసుకుని దాడిచేసి గాయపరిచి పరారయ్యారు. ఈక్రమంలో బాధితురాలు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందగా ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

చీరాలటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : లేబర్ కోడ్‌లు వినియోగం వలన కార్మికులకు నష్టం కలుగుతుందని పలువురు సీఐటీయూ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో నిసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కోడ్ విధానాన్ని వెలుగులోకి తెచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ర్యాలీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వసంతరావు, సుధీర్, సత్యమూర్తి, సుధాకర్, శివరాజు, సుజీవన, సులోచన, వెంకటేశ్వరమ్మ, అరున. సంధ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నీటి సంరక్షణతోనే సమగ్రాభివృద్ధి

రాష్ట్ర వాటర్‌షెడ్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్



వాటర్‌షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, వేదికపై ఎమ్మెల్యే ఉగ్ర

పీసీపల్లి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): నీటి సంరక్షణతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వాటర్‌షెడ్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ పేర్కొన్నారు. వాటర్‌షెడ్ పథకం కింద డ్వామా ఆధ్వర్యంలో అమలుచేస్తున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు పీసీపల్లి మండలంలోని జంగాలపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ఈ పథకం వినియోగంపై ఢిల్లీ నుంచి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్క్రీన్‌ల ద్వారా ప్రజలతో కలిసి వీక్షించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటిబిందువును పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నీటిసంరక్షణ అనేది ప్రతిఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, నీటి వనరులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు. పంటల సాగుకు, పేదరిక నిర్మూలనకు, తలసరి ఆదాయం పెంపునకు నీటిసంరక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ క్షామ పీడిత ప్రాంతమైన పశ్చిమప్రాంతానికి వాటర్‌షెడ్ పథకం ఒకవరం లాంటిదని అన్నారు.నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకుంటే కనిగిరి నియోజకవర్గం నుంచి వలసలను నివారించవచ్చునని ఆయన అన్నారు. స్పెషల్ విజిలెన్స్ ఆఫీసర్ భవానిహర్ష మాట్లాడుతూ భూగర్భ నీటిమట్టం పెంపుపై ప్రతిఒక్కరూ దృష్టిపెట్టాలన్నారు. అనంతరం నీటిని పొదుపుగా వినియోగించుకుంటామని, నీటివనరులను కాపాడుకుంటామని స్థానికులు, అధికారులతో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ముందుగా గ్రామసమీపంలోని పొలాల్లో వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టనున్న ఫాంపాండ్ పనులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సాగర్‌కుమార్, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, ఏపీడీ వండర్‌మ్యాన్, ఏపీడీ చంద్రశేఖర్‌రెడ్డి, మర్రిపూడి డబ్ల్యూసీసీ ప్రాజెక్టు ఆఫీసర్ రాజేష్‌కుమార్, ఎంపీడీవో ప్రభాకరశర్మ, తహసీల్దార్ సీహెచ్.ఉష, నాయకులు కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కసిరెడ్డి హనుమారెడ్డి, గడ్డం బాలసుబ్బయ్య, వేమూరి రామయ్య, చాగంరెడ్డి మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

కేరళ లాటరీ పేరుతో దోపిడీ

- సామాన్యులు విలవిల
- నగరంలో విచ్చలవిడిగా ఏజెంట్లు
- కార్మికులు, ఆటోడ్రైవర్లు, రోజువారీ కూలీలు లక్ష్యం

ఒంగోలుక్రైం, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): నగరంలో సామాన్యుల నుంచి నగటు కార్మికుల వరకు అంతా కేరళ లాటరీ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడిపోతున్నారు. రోజు వారి సంపాదించిన డబ్బులు సరిపోక అప్పులు చేస్తున్నారు. తమ కుటుంబాలను బజారున పడేస్తున్నారు. ఎలాంటి గుర్తింపు లేని లాటరీ పేరుతో నంబర్లు వేసిన చీటీలు విక్రయించి గంటగంటకు ఫలితాలు అంటూ ఏజెంట్లు దోచుకుంటున్నారు. ఆ మాయకు పడిపోయిన వారు కష్టపడి సంపాదించిన సొమ్మును టిక్కెట్లు కొనుగోలుకు ఉపయోగించి నష్టపోతున్నారు. ఏజెంట్లు మాత్రం సాయంత్రానికి జేబులు నింపుకొంటున్నారు. ఈ వ్యవహారం ఒంగోలు నగరంలో కొత్తేమి కాకపోయినా ఈ మధ్యకాలంలో అధికమైంది. ఒకరిద్దరు యజమానులు ఈ లాటరీ దందా నడిపిస్తున్నారు. రోజుకు లక్షలు చేతులు మారుతున్నాయి. అనధికారికంగా ఇలాంటి తంతు జరుగుతుంటే పట్టించుకునే నాథుడు లేరు. నాలుగు నంబర్లు ఉన్న చీటి విలువ రూ.60గా కొనుగోలు చేస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 6 గంటల వరకు వేరే వేరే పేర్లతో ఈ లాటరీ ఫలితాలు వస్తూ ఉంటాయి. కేవలం ఏజెంట్లు చెప్పిన నంబర్లకు మాత్రమే ప్రైజ్ తగులుతుంది. అసలు ఆ నంబర్లు ఎలా కేటాయిస్తారు, ఎక్కడ నుంచి ఫలితాలు వస్తాయి అంటే కేరళ నుంచి అని ఏజెంట్లు నమ్మబలుకుతున్నారు.

ఉదయం నుంచి 12 గంటల వరకు విక్రయం

ఎక్కువగా కూలీలు పనిచేసే ప్రాంతాలలో ఈ లాటరీ చీటీలు విక్రయాలు చేపడతారు. కేశవస్వామిపేట మీసేవ సెంటర్, జయరామ్ సెంటర్ కొండ మీద, అద్దంకి బస్టాండ్ సెంటర్ , నవభారత్ థియేటర్ సెంటర్, ట్రంక్ రోడ్డులోని కేరళ బేకరీ సమీపంలో, సంతపేట సాయిబాబా గుడి వెనుక, కొత్త మార్కెట్, మస్తాన్‌దర్గా సెంటర్లతో పాటుగా నగర శివార్లలో కూడా ఏజెంట్లు బైక్‌లపై వెళ్లి మహిళలతో కూడా లాటరీ చీటీలు కొనుగోలు చేయిస్తున్నారు.

ఉపాధి పనులకు ప్రభుత్వం ఊతం

- కూలీలను శ్రమశక్తి సంఘాలుగా విభజన
- ఒక్కో సంఘానికి ఒక మేట్
- కట్టుదిట్టంగా సాగేందుకు చర్యలు
- చీరాల క్లస్టర్ పరిధిలో సుమారు రెండు వేల సంఘాలు ఏర్పాటు

బల్లికురవ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకం పనులు కట్టుదిట్టంగా జరిగేలా కూటమి ప్రభుత్వం శ్రమ శక్తి సంఘాల ఏర్పాటుకు శరగ వేగంగా కసరత్తు చేస్తుంది. కూలీలను సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి మేట్‌ను ఏర్పాటు చేసి పనులలో పారదర్శకత తీసుకు వచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే అధికారులు గ్రామాలలో కూలీల వివరాలను సేకరించి 25 నుండి 40 మందికి ఒక సంఘంగా తయారు చేసి పనులు చేయించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు కొత్త తరహాలో పనులు చేయించేందుకు ప్రభుత్వం గత వారంరోజుల నుంచి శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేయిస్తుంది. ఒక్కో గ్రామంలో జాబ్ కార్డు ఉండి అందులో సభ్యులుగా ఉన్న కూలీలను 25 మంది నుంచి 40 మంది వరకు ఒక సంఘంగా ఏర్పాటు చేసి అందుకు పర్యవేక్షణ బాధ్యతకు ఒక మేట్‌ను నియమిస్తుంది. మేట్‌కు చదువు ఉండి సెల్‌ఫోను పరిజ్ఞానం ఉండాలని, అలానే కూలీల మస్టర్‌ను వేసేలా మేట్‌లకు శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ప్రతి గ్రామంలో కూలీలను శ్రమశక్తి సంఘాలుగా ఏర్పాటు చేసేందుకు ఉపాధి పథకం సిబ్బంది పనులును వేగవంతం చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో ఈ సంఘాలను పూర్తిస్థాయిలో తయారు చేసి పనులు చేయించేలా కసరత్తు చేస్తున్నారు.

చీరాల క్లస్టర్ పరిధిలోని అద్దంకి, బల్లికురవ, చినగంజాం, చీరాల, ఇంకొల్లు, పంగులూరు, కారంచేడు, కొరిశపాడు, మార్టూరు, పర్చూరు,



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

సంతమాగులూరు, వేటపాలెం, యద్దనపూడి మండలాల పరిధిలో ఉన్న 221 గ్రామ పంచాయతీలలో రూ.1.57 వేల మంది కూలీలు ఉపాధి పథకంలో జాబు కార్డులు కలిగి ఉన్నారు. వీరిని 25 నుంచి 40 మందిని ఒక్క శ్రమ శక్తి సంఘంగా ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో సంఘానికి ఒక మేట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇక నుంచి మేట్‌ల పర్యవేక్షణలోనే కూలీలు పనులు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలా సంఘాలుగా ఏర్పాటు అవడం వలన కూలీలకు కూడా పనులు సులువుగా చేసే వీలు ఉంటుందని అలానే గిట్టుబాటు కూలి కూడా వస్తుందని అధికారులు అంటున్నారు. కొత్త తరహాలో శ్రమశక్తి సంఘాల ఏర్పాటు వలన రానున్న రోజుల్లో పనులు కూడా శరవేగంగా జరుగుతాయని వారు అంటున్నారు. గ్రామాలలో పనిచేసే క్షేత్ర సహాయకులు పనులను పర్యవేక్షిస్తూ కూలీలకు సరిపడా పనులను గుర్తించేలా వారికి తగు ఆదేశాలను ప్రభుత్వం ఇస్తుంది. ఇప్పటికి 13 మండలాల పరిధిలో 424 శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు చేశారు. రానున్న రెండు రోజుల్లో గ్రామాలలో ఈ సంఘాల ఏర్పాటు పూర్తి స్థాయిలో చేసేందుకు గ్రామ స్థాయి అధికారులు పనిచేస్తున్నారు.

మేట్‌కు ప్రత్యేక అలవెన్స్

శ్రమశక్తి సంఘాలకు బాధ్యత వహించే మేట్‌లకు ప్రభుత్వం ప్రత్యేక ఆలవెన్స్‌లను ఇచ్చేలా కసరత్తు చేస్తుంది. ఇప్పటికే అన్ని సంఘాలలో కొంత చదువు ఉండి సెల్‌ఫోను పరిజ్ఞానం ఉండే వారిని గుర్తిస్తున్నారు. వీరికి పూర్తి స్థాయిలో ఇచ్చే అలవెన్స్‌ల విషయం ఇంకా అధికారులు ప్రకటించడం లేదు. నూతన విధానంలో పనులు చేయించేలా ప్రక్రియ కోసం సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నామని చెప్తున్నారు.

గతంలో జరిగిన అక్రమాల కట్టడికే శ్రమశక్తి సంఘాలు

గత వైసీపీ పాలనలో పలు గ్రామాలలో బోగస్ మస్టర్లు వేయడం వంటి అక్రమాలు జరిగి ఉపాధి పనులపై ప్రజలకు నమ్మకం పోయింది. దీంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉపాధి పనులను కట్టుదిట్టంగా చేసేందుకు 40 మందికి ఒక సంఘంగా ఏర్పాటు చేసి వారికి ఒక మేట్‌ను ఏర్పాటు చేస్తుంది. గతంలో పనులు చేయకుండానే కూలి నగదు జమ చేశారు. ఇక నుంచి శ్రమశక్తి సంఘానికి పని కేటాయిస్తే అంత పని చేస్తేనే కూలి నగదు సక్రమంగా చెల్లిస్తారు. అక్రమాలను అరికట్టేలా కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అధికారులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు.

శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేయిస్తున్నాం

అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీలకు శ్రమశక్తి సంఘాలుగా ఏర్పాటు చేయిస్తున్నాం. ఈ ప్రక్రియ రెండు రోజుల్లో ముగుస్తుంది. గ్రామాలలో ఇక నుంచి మేట్‌లు ఉన్న శ్రమశక్తి సంఘాల ద్వారానే పనులు జరుగుతాయి. తాము నిత్యం పనులను పర్యవేక్షించి ఎక్కువ మంది కూలీలు పనులకు వచ్చేలా చర్యలు చేపడతాం. రోజు వారి కూలీలు వలసలు పోకుండా చర్యలు చేపడతాం.

- ఏపీడీ కోటయ్యనాయక్



చెన్నుపల్లిలో సీసీ రోడ్డును తనిఖీ చేయిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

సీసీ రోడ్ల తనిఖీ

బల్లికురవ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకంలో ఇటీవల నిర్మాణం పూర్తయిన సిమెంట్ రోడ్లను బుధవారం ఒంగోలు క్వాలిటీ కంట్రోల్ డీఈఈ ఎంవీ శ్యాంప్రసాద్ బృందం తనిఖీలు చేశారు. మండలంలోని చెన్నుపల్లి, నక్కబొక్కలపాడు, వైదన, కొమ్మినేనివారిపాలెం, కొండాయపాలెం గ్రామాలలో నిర్మాణం పూర్తయిన పది సీసీ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారు. ఈసందర్భంగా రోడ్డుకు యంత్రాల ద్వారా ఎంత క్వాలిటీ ఉందో పూర్తి వివరాలను సేకరించారు. క్వాలిటీ ఉన్న రోడ్లకు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లింపులు చేస్తారని వారు ఈసందర్భంగా తెలిపారు. ఈ తనిఖీలో ఏఈఈలు శ్రీనివాస్, మాధవ్ పాల్గొన్నారు.

జొన్నతాళి సర్పంచ్ భర్త మృతి

మార్టూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జొన్నతాళి గ్రామ సర్పంచ్, టీడీపీ మద్దతుదారు శానంపూడి నాగేంద్రమ్మ భర్త వెంకటేశ్వరరావు (65) (ఎస్వీఆర్) అనారోగ్యంతో బుధవారం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొన్నిరోజులుగా అనారోగ్యకారణంగా చికిత్సపొందుతున్నారు. ఆయన మృతదేహాన్ని బుధవారం అర్ధరాత్రికి స్వగ్రాం జొన్నతాళి తీసుకువస్తారనిగురువారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబసభ్యులు తెలిపారు.



వెంకటేశ్వరరావు

ఎస్వీఆర్ మృతిపై ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

అనారోగ్య కారణంగా శానంపూడి వెంకటేశ్వరరావు మృతిచెందడంపై తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టీడీపీకి ఆయన కుటుంబానికి తీరని లోటు అన్నారు. మంచి వ్యక్తిని కోల్పోయామన్నారు. జొన్నతాళి గ్రామాభివృద్ధికి కీలకభూమిక పోషించారని, సమాజానికి నిత్యం మంచిచేయాలనే తపన గలిగిన ఎస్వీఆర్ మృతి చెందడం బాధాకరమన్నారు.

నూరు వసంతాలు నిండిన మసీదు

రూ.కోటితో పునఃనిర్మాణం

పర్చూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : పర్చూరులో ఉన్న మసీద్‌కు 100 ఏళ్లు నిండాయి. దాని స్థానంలో నూతన మసీద్‌ను నిర్మించుకునే విధంగా అడుగులు పడుతున్నాయి. సుమారు శతాబ్ద కాలం కిందట ముస్లిం సోదరులు ప్రార్థనలు జరిపించుకునే విధంగా మసీదు నిర్మాణం జరిగింది. అయితే ప్రస్తుతం మసీద్ ప్రాంగణం లోతుట్టు ప్రాంతంగా మారి కొద్దిపాటి వర్షం కురిస్తే నీరు లోపలికి చేరడంతో ఇబ్బంది కరంగా మారింది. ఏళ్లనాటిది కావడంతో నూతన మసీద్‌ను నిర్మించుకోవాలని ముస్లింలు నిర్ణయించారు. పాత భవనాన్ని తొలగించి కొత్తదాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టారు బుధవారం ముస్లిం మత పెద్దల సారథ్యంలో మసీద్ తొలగింపు కార్యక్రమం చేపట్టారు. రూ.కోటి వ్యయంతో నూతన మసీద్‌ను నిర్మించనున్నారు.



నూరు వసంతాలు నిండిన మసీదును తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చిన్నారులకు బలమైన ఆహారం అందించాలి

బల్లికురవ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : రక్తహీనత లేకుండా చిన్నారులకు బలమైన పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సంతమాగులూరు ప్రాజెక్టు సీడీపీవో సుధ కోరారు. మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో బుధవారం తనిఖీలు చేశారు. ఈసందర్భంగా చిన్నారుల ఎత్తు బరువులను సీడీపీవో తనిఖీలు చేసి తల్లులకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సౌకర్యాల గురించి వారికి వివరించారు. ప్రతినెలా అయిదో తేదీన అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలను చేసి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా అమె తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సలోమి, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్

బల్లికురవ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : పొదుపు సంఘాల బలోపేతానికి మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్ కోరారు. గురువారం బల్లికురవ మండల మహిళా సమాఖ్య సమావేశం ఏపీఎం రాజారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొదుపు గ్రూపులకు అందిస్తున్న స్త్రీనిధి, ఉన్నతి, సామాజిక పెట్టుబడి నిధి తదితర అంశాలపై అధికారులు వీవోఏలకు సూచనలు చేశారు. పొదుపు సంఘాలకు రుణాలను సకాలంలో అందజేసేలా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, ఎల్‌సీ భాస్కర్, సీసీ పేరయ్య, ఫార్మర్ మిత్ర అంజయ్య పాల్గొన్నారు.

నిరాశ్రయులకు చేయూత

చీరాలటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : నిరాశ్రయలైన వృద్ధులకు అవకాశం ఉన్న మేరకు చేయూత అందించాలని పద్మభాస్కర్ ఫౌండేషన్ ప్రతినిధి గంటా అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సాయికాలనీలోని సుమారు 35 వృద్ధ కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తన తల్లి పేరుతో నిస్వార్థంగా సేవలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కవిత, నవ్య, మాకినేని ప్రదీప్ పాల్గొన్నారు.



పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న అనిల్



మాట్లాడుతున్న ఇన్‌చార్జి చైర్మన్ జైసన్‌బాబు

ఎన్టీఆర్ అందరివాడు

ఇన్‌చార్జి చైర్మన్, వైసీపీ కౌన్సిలర్‌లు

చీరాలటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ అందరి వాడని, ఏ ఒక్క కులం, పార్టీలకు చెందిన నాయకుడు కారని మునిసిపల్ ఇన్‌చార్జి చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైసీపీ కౌన్సిలర్‌లు బత్తుల అనిల్, గుంటూరు ప్రభాకరరావు, చీమకుర్తి బాలకృష్ణ, గోలి జగదీష్, కంపా అరుణ్ అన్నారు. రెండ్రోజులుగా చీరాలలలో నెలకొన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై వివాదం పాఠకులకు విదితమే. ఈక్రమంలో బుధవారం చైర్మన్ చాంబర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దివంగత నేతలు, మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రాలకు చేసిన సేవలను వివరించారు. మాజీమంత్రి డా.పాలేటి ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజకు ప్రొటోకాల్‌లో భాగంగా ఆహ్వానించినట్లు చెప్పారు. తాము హాజరుకావడంలో ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. అవగాహన లేని కొందరు ఎన్టీఆర్‌ని కొందరికే పరిమితం చేస్తూ రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, మామిడాల సుబ్బారావు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఆర్డినో వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

చీరాలటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈఈఈ విభాగం రెండవ సంవత్సరం విద్యార్థులకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆర్డినో వర్క్‌షాప్ బుధవారం ముగిసినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు పేర్కొన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు జరిగినట్లు ప్రిన్సిపాల్ డా. కె.జగదీష్ తెలిపారు. ఆర్డినో అప్లికేషన్‌ను సాఫ్ట్‌వేర్‌లో ఏవిధంగా ఉపయోగిస్తారో వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డా.బాబూరావు, పక్కన ప్రిన్సిపాల్ మురళి

చీరాలటౌన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : క్యాన్సర్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండడంతోపాటు దాని కారకాలకు ప్రజలు దూరంగా ఉండాలని గుండె వైద్య నిపుణుడు డా.ఐ.బాబూరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్, పొగతాగడం, మద్యం సేవించడం, ఖైనీ, తంబాకు వంటి దురలవాట్లుకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.మురళి, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు సుభాషిణి, రూప, నళిని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభించండి

ఎంపీడీవో స్వరూపారాణి

పంగులూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేసి వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఎంపీడీవో కె.స్వరూపారాణి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పనులపై బుధవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేసి ఒక్కో గ్రూపునకు 20 నుంచి 50 మంది కూలీలను రిజిస్టర్ చేయాలన్నారు. రైతువారి కుంటలు, కాలువ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉదయం పనులు ప్రారంభించిన వెంటనే నేషనల్ మానిటరింగ్ మస్టర్ యాప్‌లో నమోదు చేసి పంపించాలని ఏపీవో సంతోషంకు సూచించారు. పని ప్రదేశంలో కూలీలు నాలుగు గంటలు అందుబాటులో ఉండి కొలతల ప్రకారం పని చేయాలన్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడు జ్యోతయ్య

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

అద్దంకి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): నిస్వార్థ సేవకుడు పంతంగి జ్యోతయ్య అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సంఘ సేవకుడు, రిటైర్డ్ మిలటరీ ఉద్యోగి పంతంగి జ్యోతయ్య అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని మిలటరీ వైద్యశాలలో సోమవారం మృతి చెందారు. జ్యోతయ్య మృతదేహాన్ని బుధవారం అద్దంకి లోని పోలీస్‌స్టేషన్ ఎదురు స్వగృహం వద్ద ఉంచారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఉదయం జ్యోతయ్య మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జ్యోతయ్య పేదల కోసం నిత్యం పరితపిస్తూ ఎక్కడైనా ఫంక్షన్‌ల వద్ద భోజనాలు మిగిలిపోయినా వెంటనే అర్ధరాత్రి సమయంలో సైతం పేదలకు చేర్చి పంచి పెట్టే వారన్నారు. అద్దంకిలో పచ్చదనం అలుముకోవడానికి జ్యోతయ్య ఆధ్యుడన్నారు. ఆయన మృతి అద్దంకి పట్టణ ప్రజలకు తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీడీపీ నేతలు లహరి, గట్టుపల్లి రామారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, మన్నం త్రిమూర్తులు, రోటరీ క్లబ్ సభ్యులు చప్పిడి వీరయ్య, వీరవల్లి రుద్రయ్య, దివాకర్‌దత్, దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, చుండూరి మురళి, బాషా, కాటూరి వెంకటనర్సయ్య, రఫీ, భువనేశ్వరి నివాళులర్పించారు.



జ్యోతయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి రవికుమార్

విద్యుత్ వినియోగదారుల సత్వర సేవలకు చర్యలు

ఈఈ మస్తాన్‌రావు

అద్దంకి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారులకు సత్వర సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. విద్యుత్ కనెక్షన్‌లు, వ్యవసాయ కనెక్షన్‌లు, అదనపు లోడు, బిల్లుల చెల్లింపు తదితర అంశాలకు సంబంధించి ఈఈ కార్యాలయం కు అందిన అన్ని ప్రతిపాదనలు, అర్జీలకు ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా సమాచారం అందించటం జరుగుతుందన్నారు.పారదర్శకంగా సేవలు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈఈ కార్యాలయంలో బుధవారం నుంచి వినియోగదారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా ఒక విగ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాట్సాప్ గవర్నెన్స్‌లో మన మిత్ర పౌర సేవలలో ఎనర్జీ సేవలు కూడా ఉన్నందున వినియోగదారులు 9552300009 నెంబర్‌ను వినియోగించుకోవాలన్నారు.

విధులకు ప్రశాంతంగా వెళ్లేలా సహకరించాలి

ఆర్టీసీ సిబ్బంది కుటుంబ సభ్యులతో డీఎం రామ్మోహనరావు

అద్దంకి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ డ్రైవర్‌లు విధులకు వెళ్లేటప్పుడు ప్రశాంతతతో వెళ్లేలా కుటుంబ సభ్యులు తమవంతు సహకారం అందించాలని ఆర్టీసీ డీఎం రామ్మోహనరావు కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక డీఎం కార్యాలయంలో ప్రమాదాలు చేసిన డ్రైవర్‌లు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవర్‌లు ప్రశాంతంగా విధులు నిర్వహించినప్పుడే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఇందు కోసం కుటుంబసభ్యుల సహకారం ఎంతైనా అవసరం అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం మహబూబీ పాల్గొన్నారు.



ఆర్టీసీ డ్రైవర్‌లు, కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న డీఎం రామ్మోహనరావు

రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలి

మార్టూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఫార్మర్స్ రిజిస్ట్రీలో రైతులందరూ తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తద్వారా రైతులందరికీ ఐడీ నంబరును కేటాయిస్తారని మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు అన్నారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మార్టూరు, నాగరాజుపల్లి గ్రామాలలో మొక్కజొన్న, వేరుశనగ పంటలను శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన రైతులతో మాట్లాడారు. ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయఅధికారి బీ అంజిరెడ్డి, వ్యవసాయ సహాయకులు హరి, సువర్చల, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

యద్దనపూడి : యద్దనపూడి మండలంలో బుధవారం గన్నవరం, పూనూరు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మేరమ్మ రైతుల వెంట వెళ్లి శనగ పొలాలను పరిశీలించారు. వారికి శనగ పైరులో కుంకుమ తెగులు నివారణకు మందుల వినియోగంపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసు బాబు, హరీష్ పాల్గొన్నారు.

డ్రోన్‌తో సమయం, ఖర్చు ఆదా

మేదరమెట్ల : డ్రోన్‌ల వినియోగంతో తక్కువ సమయంలో తక్కువ మోతాదు పురుగు మందులను పచికారీ చేసుకోవచ్చని ఏడీఏ ధనరాజ్ తెలిపారు. బుధవారం మండలంలోని పి.గుడిపాడు, తిమ్మనపాలెం గ్రామాల్లో డ్రోన్‌ల వినియోగంపట్ల ఆయన రైతులకు వివరించారు. డ్రోన్‌లతో పురుగు మందు పిచికారీ చేయడంవల్ల పురుగుమందు ఖర్చు తగ్గడంతో పాటు మందు సమపాళలలో అన్ని మొక్కలకు పడుతుందన్నారు. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ప్రతి మండలానికి 2 లేదా 3 రైతుల గ్రూపులకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఏఏవో షరీఫ్, మేరి గ్రామ రైతులు పాల్గొన్నారు.



డ్రోన్ వినియోగంపై వివరిస్తున్న ఏడీఏ ధనరాజ్

ఇంకొల్లు : వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా శనగలో కుంకుమ తెగులు రాకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని నాగండ్ల, సూదివారిపాలెంలో బుధవారం శనగను ఆయన పరిశీలించారు. శనగలో కుంకుమ తెగులు రాకుండా ఎకరాకు 400మిల్లీ హెక్సకోనోజోల్ పిచికారీ చేయాలన్నారు. పూత రాలకుండా ప్లానోఫిక్స్ కంటాప్లస్‌ను పిచికారీ చేసుకోవాలని సూచించారు. పొగాకు పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరాకు ఫ్లూబెండమైడ్ 50 మి.లీ. పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశు సంవర్ధ శాఖ, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

బల్లికురవ : రైతులు పంట మార్పిడి పద్ధతి పాటిస్తే అధిక దిగుబడులతో లాభాలు గడించ వచ్చని ఏవో కుమారి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అంబడిపూడి, వల్లాపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏవో మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగుపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆనంతరం దాళ్వా పంటగా వరి సాగు చేస్తున్న రైతులతో అమె మాట్లాడుతు పంట దుక్కులలో ఎకరాకు 20కేజీల వంతున జింక్‌ను చల్లాలని తెలిపారు. వరి నాటు వేసే రైతులు అయిదు నుంచి ఆరు మొక్కలను నాటాలని తెలిపారు. ఒక పంట సాగు చేశాక వెంటనే అదే పంట వేయకుండా మరలా వేరే రకం పంట వేయడం వలన దిగుబడులు పెరగడంతో పాటు తెగుళ్ల కూడా తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏలు ప్రవీణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : మొక్కజొన్నలో సమగ్ర ఎరువుల యాజమాన్యం చేపట్టాలని ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం కొటికలపూడి, కుంకుపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోందిలో భాగంగా రబీలో సాగు చేసిన మొక్కజొన్నను పరిశీలించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి దీప్తి, ఏఈవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.